# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శనివారం 30, మార్చి 2024 | 16 పేజీలు


## కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ చైర్మన్‌గా మంత్రి శ్రీధర్‌బాబు

### - కీలక బాధ్యతలు అప్పగించిన అధిష్టానం



మంథని – ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కీలకమై ఎన్నికల మానిఫెస్టో కమిటీ చైర్మన్‌గా భాద్యతలు నిర్వహించి ప్రజలకు ఆమోదయోగ్యమైన మానిఫెస్టోను రూపొందించి ప్రజల ఆమోదం పొందిన రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబుకు ఎఐసిసి మరో కీలక భాద్యత అప్పగించింది. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మానిఫెస్టో కమిటీ చైర్మన్‌గా మంథని ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబుకు కాంగ్రెస్ పార్టీ కీలక భాద్యతలను అప్పగించింది.

2లో...



### రంజాన్ వేళలు

ఇఫ్తార్ – సా॥ 06 : 34

సహర్ – ఉ॥ 04 : 57

## మండుతున్న ఎండలు..
# ఎండుతున్న పంటలు



- పశువులకు మేతగా వరి పంట
- నీరు లేని వ్యవసాయ బావులు, బోరులు
- అడుగంటిన భూగర్భజలాలు
- తెగుళ్లతో దిగుబడులు రాని వరి పంట
- రైతన్న పై పగపట్టిన ప్రకృతి
- దిగాలు పడుతున్న వరి రైతులు
- పత్తాలేని ఏఈవోలు
- ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు

2 లో..





రైతాంగం పై ప్రకృతి పగపట్టింది. భానుడి భగ భగతో పంటలన్నీ ఎండిపోవడమే కాకుండా, మరో పక్కా వరి పంటకు తెగుళ్లు సోకి దిగుబడులు పూర్తిగా తగ్గిపోయాయి. పంట కోతకు వస్తుందనే ఆశతో ఉన్న రైతాంగానికి దిగుబడులు దిగాలు పట్టుకోగా, మరో ఎండ తీవ్రకు పంటంతా ఎండిపోతుంది. అప్పుల పెట్టుబడులు పెట్టి, పంట చేతికందుతుందనే గంపెడు ఆశతో ఉన్న రైతుకు ఎండి రూపంలో తీవ్ర నష్టం చేస్తుంది. ఇప్పటికే పంటలకు సాగు నీరందించేందుకు రైతులు భగీరత ప్రయత్నం చేస్తున్నారు. కొన్ని గ్రామాల్లో పంటలు ఎండిపోకుండా వాటర్‌ట్యాంకర్లతో నీటిని సరఫరా చేస్తున్నారు. ఇలా చేసిన చోట తెగుళ్లు సోకి దిగుబడులు రాకుండా అడ్డుకుంటున్నాయి. అంతేకాకుండా భూగర్భ జలాలు అడుగంటి పోయి, వ్యవసాయ బావులు, బోరు బావులు నీళ్లు లేక బావురుమంటున్నాయి. మరో పక్కా ప్రభుత్వం మాత్రం వరి ధాన్యం కొనుగోలు చేసేందుకు కేంద్రాలు ఏర్పాటులో నిమగ్నమైయ్యాయి.

కోనరావుపేట, ప్రభాతవార్త:

2 లో..

## నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించుకోవాలి



### సిఅండ్ఎండి ఎన్ బలరామ్

2లో...

రామగిరి-ప్రభాతవార్త: నిర్ధేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించుకోవాలని సింగరేణి సంస్థ సిఅండ్ఎండి ఎన్ బలరామ్ అన్నారు.శుక్రవారం ఆర్జీ-3 ఏరియాలోని ఓసిపి2 ఉపరితల గనిలో పర్యటించారు.దీనిలో భాగంగా ముందుగా వ్యూ పాయింట్ వద్ద ఉత్పత్తి,ఉత్పాదక వివరాలు అడిగి తెలుసుకన్నారు. తదుపరి ఉపరితల గనిలో నడుస్తున్న మట్టి, బొగ్గు వెలికితీత పనులను పరిశీలించి క్వారీని సందర్శించారు.

## గచ్చిరోలిలో జరిగినవి
# ప్రభుత్వ హత్యలు..

### ఆ హత్యలకు తెలంగాణ ప్రభుత్వం బాధ్యత వహించాలి



భారత కమ్యూనిస్టు పార్టీ(మావోయిస్టు)
తెలంగాణ రాష్ట్ర కమిటీ

పత్రికా ప్రకటన తేది:29_03_2024

2లో...

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: గడ్చిరోలిలో ఇటీవల జరిగిన ఆదివాసీల హత్యలకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, తెలంగాణ పోలీసులే బాధ్యత వహించాలన్నారు.

## నేతన్నల సమస్యలపై
# సీఎంకు బండి సంజయ్ లేఖ

### వివిధ రకాల సబ్సిడీలు, మార్కెటింగ్ కల్పించాలని డిమాండ్

సిరిసిల్ల బ్యూరో, మార్చి 29, ప్రభాతవార్త : సిరిసిల్ల నేత కార్మికులకు ప్రభుత్వ ఆర్డర్లు ఇచ్చి వెంటనే ఆదుకోవాలని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ కోరారు. నేత కార్మికులకు పని కల్పించాలని, ప్రభుత్వ ఆర్డర్లు ఇచ్చి వస్త్ర పరిశ్రమను ఆదుకోవాలని, విద్యుత్ సబ్సీడీలను కొనసాగించాలని కోరుతూ బండి సంజయ్ శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు.



## పెండింగ్ కేసులపై
# ప్రత్యేక దృష్టి సారించాలి

### పటిష్టమైన ప్రణాళికతో లోక్‌సభ ఎన్నికల నిర్వహణ

### జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్

16 లో..



జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త : నేర విచారణ మరింత సమర్థవంతంగా చేయడంతో పాటు కేసులను సత్వరం పరిష్కరించే విధంగా పోలీస్ అధికారులంతా సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ సూచించారు.

# మండుతున్న ఎండలు.. ఎండుతున్న పంటలు

మొదటి పేజీ తరువాయి..





ప్రభుత్వం వరికి మద్దతు ధర గ్రేడ్ ఏ రకానికి రూ.2203లు, గ్రేడ్ బి రకానికి రూ.2183లు ప్రకటించింది. కానీ రైతు మాత్రం పంట దిగుబడులు రాక ఆందోళన చెందుతున్నారు. ప్రతి యేటా ఆశించినంతగా పంట దిగుబడులు రావడంతో, చేసిన అప్పులు మీద పడకుండా ఉండేవి. ఈ సీజన్‌లో మాత్రం రైతులు పండించిన పంటకు దిగుబడులు రాక పెట్టిన పెట్టుబడులు మీద పడి అప్పుల పాలయ్యే పరిస్థితి నెలకొంది. కోనరావుపేట మండలం మెట్టప్రాంతం కావడంతో ప్రకృతి పై ఆధారపడి వ్యవసాయం సాగిస్తుంటారు. మండలంలో ప్రధాన పంటగా వరి పంటను సాగు చేస్తుంటారు. తదుపరి పంట పత్తి పంటను సాగు చేస్తుంటూ రైతులు జీవనం సాగిస్తున్నారు. మండలానికి ప్రధాన జలవనరు అయినా నిమ్మపల్లి మూలవాగు ప్రాజెక్ట్ పై ఆధారపడి వరి పంటను సాగు చేస్తుంటారు. అందులో నిమ్మపల్లి, వట్టిమల్ల, గిరిజన తండాలు,కాల్వల ద్వారా పంటను సాగు చేస్తుండగా, వరి పంట ఎక్కువగా సాగు చేసే కొండాపూర్, వెంకట్రావుపేట, నిజామాబాద్, మామిడిపల్లి, కనగర్తి, ధర్మారం గ్రామాల్లో వరి పంటను అధికంగా సాగు చేస్తుంటారు. మండల వ్యాప్తంగా వరి పంట 18 వేల ఎకరాల్లో సాగు చేయగా, అందులో పంటకు మెడ విరుపు, ఉసా తిరుగుడు తెగుళ్ల సోకి పంట దిగుబడులు రాకుండా చేస్తున్నాయి. మెడ విరుపు తెగులుతో విత్తనాలకు పోషకాలు అందే ప్రదేశంలో కొరికి వేయడంతో వడ్ల విత్తు తాలు అయిపోయి, పంట నష్టపోతుంది. ఉసా తిరుగుడు తెగుళ్లతో పంటంతా తెల్లబడిపోయి, దిగుబడులు తగ్గిపోతాయి. ఇలా పంట కోతకచ్చే సమయానికి ఎండ తీవ్రతో ఎండిపోవడంతో పాటు తెగుళ్ల సోకి రైతులను నిండా నష్టపరిచాయి. మల్కాపేట గ్రామంలో ఎల్లంపల్లి ఎత్తిపోతల 9వ ప్యాకేజీ పథకం ద్వారా 3 టీఎంసీల సామర్థ్యం కలిగిన ప్రాజెక్ట్‌ను ప్రభుత్వం నిర్మించింది. పనులు పూర్తి చేసుకొని ప్రారంభానికి సిద్ధంగా ఉంది. కానీ ఆ ప్రాజెక్ట్ ప్రారంభమై, అందులోకి ఎల్లంపల్లి నీళ్లు ఎతలిపోతల ద్వారా నింపితే కోనరావుపేటకు సాగు నీటికి కరువు లేకుండా ఉండేది. భూగర్భ జలాలు అడుగంటి పోకుండా, పైకి వచ్చి వ్యవసాయ బావులు, బోరు బావుల్లో నిరంతరం పుష్కలంగా ఉండేదనీ రైతులు వాపోతున్నారు. ఇప్పటికే రైతులు సాగునీటిని పైకి తీసుకవచ్చేందుకు భగీరథ ప్రయత్నాలు ముమ్మరం చేశారు. బావుల్లో పూడికతీత పనులతో పాటు బోరు బావుల్లో ఫ్లైసింగ్ లాంటి పనుల్లో నిమగ్నమయ్యారు. అయినప్పటికి పూర్తిగా భూగర్భజలాలు అడుగంటి పోవడంతో రైతుల ప్రయత్నాలు విఫలమవుతున్నాయి. మండలంలో ఇప్పటికే భానుడి తాపం 39 డిగ్రీల ఉష్ణోగ్రత ఉంది. దీంతో బయటకు వెళ్లాలంటే జనం జంకుతున్నారు. మధ్యాహ్నం వేళ ఇండ్లకే పరిమితమవుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పంటలు సైతం ఎండ తీవ్రతకు గోలలు నేలపై వాలిపోతున్నాయి. అదేవిధంగా పంట సస్యరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలు, అవగహన సదస్సులు నిర్వహించాల్సిన ఏఈవోలు గ్రామాల్లో కనిపించడం లేదని రైతులు వాపోతున్నారు. రైతు వేదికలో అందుబాటులో ఉండాల్సిన ఏఈవోలు మీటింగ్‌ల పేరిట సిరిసిల్ల,వేములవాడలో ఉన్నామంటూ సమాధానాలు చెబుతూరాని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, ఏఈవోలు రైతులకు అందుబాటులో ఉంటూ, పంటల సాగుపై రైతులకు ఎప్పటికప్పుడు సూచనలు, సలహాలు ఇచ్చేలా ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ చూపాలని రైతులు కోరుతున్నారు.

## కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ చైర్మన్‌గా మంత్రి శ్రీధర్‌బాబు

మొదటి పేజీ తరువాయి..

ప్రజల ముంగిట్లోకి జాతీయ మానిఫెస్టోను తీసుకెళ్లటానికి గాను పార్టీ అధిష్టానం శ్రీధర్‌బాబుకు కీలక బాధ్యతలను అప్పగించింది. రాష్ట్రంలో అత్యధిక ఎంపి స్థానాలను కైవసం చేసుకునే విధంగా మానిఫెస్టోను రూపొందించనున్నారు. ఈ మ్యానిఫెస్టోలో శ్రీధర్‌బాబు తో పాటు ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య కన్వీనర్‌గా, ఎ. శ్యామ్‌మోహన్, బి. కమలాకర్‌రావు, డాక్టర్ బిఎం వినోద్‌కుమార్, డాక్టర్ మహ్మద్ రియాజ్, బి.జనక్‌ప్రసాద్‌లు కమిటీ సభ్యులుగా ఉంటారు. వీరు 15రోజుల్లో మ్యానిఫెస్టో నివేదికను తయారు చేసి అధిష్టానానికి అందించనున్నారు. మంత్రి శ్రీధర్‌బాబుకు కాంగ్రెస్ పార్టీలో మరో కీలక భాధ్యతను అప్పగించటం పట్ల మంథని నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించుకోవాలి

మొదటి పేజీ తరువాయి..



బేస్ వర్క్‌షాప్ నందు గల పని స్థలాలను,యంత్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.అనంతరం అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్ట్‌లో జరుగుతున్న 3సీమ్ పంచ్ ఎంట్రీ పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ ఆర్థిక సంవత్సరానికి గాను నిర్దేశించిన లక్ష్యాన్ని అధిగమించినందుకు ఆర్జీ-3 ఏరియా అధికారులకు,ఉద్యోగులకు అభినందనలు తెలియజేశారు.అలాగే సంస్థ నిర్దేశించుకున్న 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి,రవణా లక్ష్యాలను భద్రతతో సాధించుకోవడానికి సమిష్టిగా కృషి చేయాలని అన్నారు.

# గడ్చిరోలిలో జరిగినవి ప్రభుత్వ హత్యలు

మొదటి పేజీ తరువాయి..

అమాయక గిరిజన యువకులను దుమ్ముగూడెంలో అరెస్టు చేసి, వారిని మాయం చేసి, ఆదివాసీ యువకులను ఏం చేసారో..? ప్రభుత్వం జవాబు చెప్పాలని భారత కమ్యూనిస్టు (మావోయిస్టు) తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్ శుక్రవారం పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో తీవ్రంగా ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం పేరుతో అధికారాన్ని చేపట్టిన కాం గ్రెస్ పార్టీ, బిజెపితో చేతులు కలిపి విప్లవ ప్రతిఘాతుక, కగార్ (అంతిమ దశ) అపరేషన్స్ కొనసాగిస్తున్నారని, ప్రజలపై, ప్రజాస్వామ్యవాదులపై దాడులు చేయడానికి పూనుకున్నాయని, మావోయిస్టు పార్టీ నిర్మూలనకు నిర్ణయాత్మక యుద్ధాన్ని పాలక ప్రభుత్వాలు ప్రకటించాయని మావోయిస్టు నేత జగన్ తన లేఖలో పేర్కొన్నారు. అందులో భాగంగానే మార్చి 19వ తేదిన మహారాష్ట్ర జిల్లా, గడ్చిరోలి జిల్లా, అహిరి తాలుకాలో కొల్లామర్క అడవి ప్రాంతంలో రేషన్‌పల్లి గ్రామం వద్ద ఎన్‌కౌంటర్ పేరుతో మా కామ్రేడ్స్‌ను కామ్రెడ్ మంగు, (డివిసిఎం), కామ్రెడ్ రాజు (పిఎం), కా మ్రెడ్ బుద్రామ్ (పిఎం)లను హత్య చేసారని మావోయిస్టు నేత జగన్ తన లేఖలో పేర్కొన్నారు. తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని అమలు చేస్తామన్న కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని చేపట్టిన అనంతరం ఇప్పుడు విప్లవకారులను హత్యలు చేస్తుందని జగన్ తన లేఖలో తీవ్రంగా దుయ్యబట్టారు. వాస్తవానికి గడ్చిరోలిలో జరిగిన ఆ బూటకపు ఎన్‌కౌంటర్ ఘటన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం, తెలంగాణ పోలీసుల ద్వారా జరిపించిందని జగన్ తన లేఖలో ఆరోపించారు. మావోయిస్టులు తినే ఆహార పదార్థాల్లో విషం కలిపి ఇచ్చి తిన్నాక వాళ్లు స్పృహ కోల్పోయాక వారిని పట్టుకుని, తీవ్రంగా చిత్రహింసలకు గురిచేసి, క్రూరంగా హత్య చేసారని, ఈ పథకాన్ని మంచిర్యాల పోలీస్ ఉన్నతాధికారులు అమలు చేసారని జగన్ తన లేఖలో పేర్కొన్నారు. ఈ ఎన్‌కౌంటర్ నెత్తుటి మరకలు తెలంగాణ ప్రభుత్వం చేతులకు అంటకుండా మహారాష్ట్ర పోలీసుల ఎన్‌కౌంటర్‌లో మరణించినట్లు నాటకీయంగా చిత్రీకరించారని జగన్ తన లేఖలో పేర్కొన్నారు. సి-60 పోలీసులకు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందారన్న విషయంలో ఏ మాత్రం వాస్తవం లేదని, మహారాష్ట్ర, మంచిర్యాల, భూపాలపల్లి, గడ్చిరోలి జిల్లాల పోలీస్ ఉన్నతాధికారుల సంయుక్త సమావేశం జరిపారని మావోయిస్టు నేత జగన్ తన లేఖలో ఆరోపించారు. ఈ సంఘటనతో ప్రజాస్వామ్యం అనే ముసుగు తొడుక్కున్న కాంగ్రెస్‌పార్టీ దమననీతి ఎంటో...?అర్థమవుతుందని, అదే విధంగా మార్చి 8వ తేదిన చత్తీస్ ఘడ్ బీజాపూర్ జిల్లా, ఉసూర్‌బ్లాక్, తుమ్మిరెల్లి గ్రామానికి చెందిన మాధవ్, మాద్కల్ అనే ఇద్దరు అమాయక ఆదివాసీ యువకులను దుమ్ముగూడెం పోలీసులు అరెస్టు చేసి వారిని మాయం చేసారని, వారి తల్లిదండ్రులు, వారి బిడ్డల కోసం 25రోజులుగా గ్రామస్తులతో కలిసి పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరుగుతున్నారని, ఇప్పటికి వారు ఎక్కడ ఉన్నారో..? అచూకీ చెప్పడం లేదని, జగన్ తన లేఖలో పేర్కొన్నారు. పోలీసులు మేము అరెస్టు చేయలేదని బూకాయిస్తూన్నారని, చత్తీస్‌ఘడ్ నుంచి మిర్చి కోతలకు వెళ్తున్న ఆదివాసీలను మావోయిస్టుల నేపంతో పోలీసులు వేదిస్తున్నారని, వారి ఇండ్ల వద్దకు వెళ్లి అరెస్టులు చేసి, తీసుకెళ్తున్నారని, లాకప్‌లో చిత్రహింసలకు గురిచేస్తున్నారని మావోయిస్టు నేత జగన్ తన లేఖలో ఆరోపించారు. బాధితుల ద్వారానే పోలీసులు ఎలాంటి చిత్రహింసలకు గురిచేయలేదని పత్రాలు రాయించుకుని బయటకు పంపిస్తున్నారని, ఇటీవలే చెర్ల పోలీసులు చత్తీస్‌ఘడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా నేంద్ర గ్రామస్తులను 5గురిని పట్టుకుని, అందులో ముగ్గురు యువకులను చిత్రహింసలకు గురిచేసి, ఎలాంటి చిత్రహింసలకు గురిచేయలేదనే ప్రతాన్ని వ్రాయించుకున్నారని లేఖను జగన్ తన ప్రకటనలో ఉదహరించారు. దోపిడి పాలకులు, ఆదివాసీలకు ఈనేలపై బతికే అధికారం లేదన్నట్లుగా వ్యవహరిస్తున్నారని, ఆదివాసీ పౌరులు ఈ సమాజంలో బ్రతకడమే నేరంగా భావిస్తున్నారని జగన్ తన లేఖలో పేర్కొన్నారు. బడా కార్పోరేట్ల సామ్రాజ్యవాదుల దోపిడి ప్రయోజనాల కోసం, వారికి కొమ్ముకాస్తున్న పాలకులు ఆదివాసీ ప్రాంతాలను, అడవులను భూములను అమ్మివేసి, క్యాంపులతో నింపుతున్నారని, దీనితో ఆదివాసీలు తమ నివాసాలు కోల్పోతున్నారని, ప్రజల జీవనం గడవడానికి కూలీకి వెళ్తే.. అక్కడ కూడా బ్రతకనివ్వడంలేదని మావోయిస్టు అధికార ప్రతినిధి జగన్ తన లేఖలో వివరించారు. పాలకులు, ఆదివాసీలను దేశపౌరులుగా గుర్తించడం లేదని, వారికి రాజ్యాంగ కల్పించిన చట్టాలు సైతం వర్తించడంలేదని, వారిని మనుషులుగా చూడడంలేదని జగన్ తన లేఖలో పేర్కొన్నారు. ఆదివాసీలను కొట్టి చంపిన, అక్రమ కేసులు బనాయించిన అడిగే వారులేరని, ఆదివాసీల పేరు చెప్పుకుని వారి ఓట్లతో అధికారంలో భాగమై మంత్రిగా కొనసాగుతున్నప్పటికి వారి పక్షాన నోరు మెదపడంలేదని జగన్ తన లేఖలో పేర్కొన్నారు. గడ్చిరోలిలో జరిగిన ఎన్‌కౌంటర్‌కు ఆదివాసీల యువకుల అదృశ్యం అయిన సంఘటనకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పూర్తి బాధ్యత వహించాలని, మాయంకాబడిన చత్తీస్‌ఘడ్ రాష్ట్ర యువకులను వివరాలను బహిరంగంగా ప్రకటించాలని, వారిని మాయం చేసిన పోలీస్ అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మావోయిస్టు అధికార ప్రతినిధి జగన్ తన లేఖలో డిమాండ్ చేసారు.



భారత కమ్యూనిస్టు పార్టీ(మావోయిస్టు)
తెలంగాణ రాష్ట్ర కమిటీ

పత్రికా ప్రకటన

## నేతన్నల సమస్యలపై సీఎంకు బండి సంజయ్ లేఖ

మొదటి పేజీ తరువాయి..



వస్త్ర పరిశ్రమ సంక్షోభంతో గత కొన్ని నెలలుగా నేత కార్మికులు, ఆసాములు ఉపాధి కోల్పోయి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన పాత బకాయిలు 270 కోట్ల రూపాయలు ఇప్పటి వరకు చెల్లించలేదని, కొత్త ఆర్డర్లు ఇవ్వకపోవడంతో వస్త్ర పరిశ్రమపై ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆధారపడి పని చేస్తున్న సుమారు 20 వేల మంది పవర్ లూం అనుబంధ రంగాల కార్మికులు పనులేక పస్తులుంటున్నారని పేర్కొన్నారు. అప్పులు చేసి ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే బకాయిలు చెల్లించి కొత్త ఆర్డర్లతో పరిశ్రమను ఆదుకోవాలని గత 27 రోజులుగా కార్మికులు సమ్మె చేస్తున్న ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం బాధకరమన్నారు. గత ప్రభుత్వం బతుకమ్మ చీరలు ప్రవేశపెట్టి ఖచ్చితంగా బతుకమ్మ చీరలను నేయాలంటూ ఆసాములను, యజమానులపై ఒత్తిడి చేసి పాత వ్యాపారాలపను బంద్ చేయించిందన్నారు. ఆ తరువాత మాస్టర్ వీవర్స్ పేరుతో పెద్ద యజమానులకు బతుకమ్మ చీరల ఉత్పత్తి ఆర్డర్లు ఇచ్చి చిన్న యజమానులను, ఆసాములను కూలీలుగా మార్చిందని పేర్కొన్నారు. బతుకమ్మ చీరలను ఉత్పత్తి చేసిన యజమానులను సైతం ప్రభుత్వం నుంచి సక్రమంగా పేమెంట్లు రాకపోవడంతో సుమారు 270 కోట్ల రూపాయలు బకాయిలు పేరుకుపోయాయన్నారు. దీంతో వ్యాపారాలు చేయడానికి డబ్బుల్లేక కొత్త ఆర్డర్లు లేక యజమానులు వస్త్ర పరిశ్రమను బంద్ పెట్టారని తెలిపారు. ఫలితంగా పరిశ్రమతోపాటు అనుబందంగా ఉన్న వార్పిన్, సైజింగ్, డైయింగ్ రంగాలపై ఆధారపడిన బతుకుతున్న వేలాది కార్మిక కుటుంబాలు రోడ్డున పడ్డాయని గత 27 రోజులుగా ఆసాములు రిలే నిరాహారదీక్షలు చేస్తున్నారని తెలిపారు. ఆసాములు, కార్మికుల న్యాయమైన డిమాండ్లు న్యాయమైనవేనని వెంటనే సిఎం స్పందించి సమ్మె విరమింపజేయాలని బకాయిలను విడుదల చేయాలని బండి సంజయ్ కోరారు. అలాగే పవర్ లూం కార్ఖానాలకు గత 24 సంవత్సరాల నుంచి 50 శాతం సబ్సిడీతో అందిస్తున్న విద్యుత్‌ను నిలిపివేయడంతో రెట్టింపు బిల్లులు వస్తున్నాయని ఆసాములు ఆ బిల్లులు చెల్లించలేక ఇబ్బందులక గురవుతున్నారని వివరించారు. దీంతో కోట్లాది రూపాయల విద్యుత్ బకాయిలు పేరుకుపోయాయని తక్షణమే విద్యుత్ బకాయిలను మాఫీ చేయడంతో పాటు యథావిధిగా సబ్సిడీని కొనసాగించాలని కోరారు. దీంతో కార్మికులకు ఇవ్వాల్సిన పది శాతం యారన్ సబ్సిడీని వెంటనే అందించాలని నేత కార్మికున్ని ఆసామి చేయాలన్నా సంకల్పంతో గత ప్రభుత్వం 370 కోట్ల వ్యయంతో ప్రవేశపెట్టిన వర్కర్ టూ ఓనర్ పథకం అర్థాంతరంగా నిలిచిపోయిందని ఈ పథకాన్ని ప్రారంభించాలన్నారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను సంక్షోభం నుంచి గట్టెక్కించేలా అన్ని చర్యలు చేపట్టాలని సిఎం రేవంత్ రెడ్డికి బండి సంజయ్ రాసిన లేఖలో పేర్కొన్నారు.

# రైతులపై మొసలి కన్నీరు ఎందుకు కేటీఆర్

**-సిరిసిల్ల సంక్షోబానికి కేటీఆర్ కారణం**

**కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్**

**తంగళ్ళపల్లి, మార్చి 29, ప్రభాతవార్త:-**

గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో రైతులను అరిగోస పెట్టారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ అన్నారు. కూలిపోయే కాళేశ్వరం లాంటి కట్టడాలు కట్టి మీ తప్పిదాలను కప్పిపుచ్చుకుంటు, కరువుకు కారణం కాంగ్రెస్ అనడం సిగ్గుచేటు రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ఈ నెల 31వ తేదీన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జలగం ప్రవీన్ కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం మధ్యాహ్నం ఒకటిన్నర గంటల సమయంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 31న తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ఇంపీరియల్ గార్డెన్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్ దుద్దిల్ల శ్రీదర్ బాబు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరవుతారని తెలిపారు. మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాలొ న్నారు. రోజున ఎమ్మెల్యే కేటీఆర్ మాట్లాడిన మాటలపై తంగళ్ళపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సంర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పంట నష్టపోయిన బస్వాపూర్ రైతుల బాధలు పట్టించుకున్న పాపాన పోలేదని, వాళ్ళకు ఏం న్యాయం చేశారని ప్రశ్నించారు. రైతులను ఆదుకోవాలని చెప్పడం శుభ పరిణామం కానీ గత పది సంవత్సరాలు రైతులకు ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. అప్పుడు గుర్తుకు రాని రైతులు ఇప్పుడు గుర్తుకు వచ్చారంటే శోచనీయం అని అన్నారు. సిరిసిల్లలో కొన్ని ప్రైవేట్ సంక్షన్లకు వచ్చిన కేటీఆర్, రైతులు ఏమైనా అనుకుంటారని వారిని పరామర్శించిండు తప్ప ఎంలేదు అన్నారు. అకాల వర్షాలతో రైతులు పంట నష్టపోతే ట్విట్టర్‌లో సొల్లు చెప్పే నీకు రైతుల పట్ల ప్రేమ లేదు అని అన్నారు. రైతులను ఆదుకోవాలని కోరితే వాళ్ళను కొట్టి సంకెళ్ళు వేసిన ఘనత మీది అని తెలిపారు. హరీష్‌రావు తన నియోజకవర్గంలో కాల్వలు తవ్వి రైతులకు అండగ ఉంటే ...రైతులను పట్టించుకోక కాల్వలు పూర్తి చేయక నీళ్ళు తేని నువ్వు మాట్లాడం సరికాదన్నారు. అనానదాతలకు అందరికి అండగా ఉండే పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. పంట నష్టపోయిన రైతులకు పది వేలు నష్ట పరిహారం



అంజేస్తామన్నారు. మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తే ఊరుకునేది లేదు అని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు. ఆదివారం రోజు జరిగే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలి....తంగళ్ళలపల్లి మండల కేంద్రంలో ఈ నెల 31వ తేదీన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం జరుగుతుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీన్ మీడియా సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 31న తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ఇంపీరియల్ గార్డెన్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి మంత్రులు పొన్నం ్రభాకర్ గౌడ్ దుద్దిల్ల శ్రీదర్ బాబు, ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి హాజరవుతారని తెలిపారు. మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రతి ఒక్కరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# బహుజన సమాజ్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమీక్షా సమావేశం

**రుద్రంగి, మార్చి 29, ప్రభాతవార్త:-**

రుద్రంగి మండల కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమీక్షా సమావేశం నియోజకవర్గ కన్వీనర్ గస కంటి అరుణ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు వర్ధవెల్లి స్వామి గౌడ్ గారు ముఖ్య అతిథిగా హాజరవడం జరిగింది. ఈ సందర్భంగా రుద్రంగి మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది రుద్రంగి మండల ఇంచార్జిగా మానాల గ్రానికి చెందిన గుడిసె గంగరాజాం రుద్రంగి గ్రామానికి చెందిన సుంచు అనిల్ కుమార్ గారిని రుద్రంగి మండల అధ్యక్షుడు నియమించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు వర్ధవెల్లి స్వామి గౌడ్ మాట్లాడుతూ



రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునివ్వడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలన గొప్పగా చూపుతూ అందులోని ఒకటి రెండు హామీలను నెరవేర్చని ఎం మొహం పెట్టుకొని పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు అడగడానికి వస్తారని ఏద్దేవా చేశారు. అలాగే మత విద్వేషాలు రెచ్చగొడుతున్న బిజేపీ పార్టీని పార్లమెంట్ ఎన్నికల్లో బొందపెట్టాలని పిలుపునిచ్చారు. పార్టీలోకి ఎందరో వస్తారు పోతారు దానికి కార్యకర్తలు అధైర్య పడవద్దని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీని ఆదరించి ఏనుగు గుర్తుకు ఓటు వేసి పార్లమెంట్ అభ్యర్థిని అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో వేములవాడ నియోజకవర్గ కన్వీనర్ గసికంటి అరుణ్, జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ బందెల దేవరాజ్, వేములవాడ నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ కాదాసు మహేందర్, సీనియర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తుల అరెస్ట్



**మెటుపల్లి, మార్చి 29, ప్రభాతవార్త:-**

మల్లాపూర్ మండలంలోని ఓబులా పూర్ చెక్ పోస్ట్ వద్ద తమ పోలీసు సిబ్బంది వాహనాల తనిఖీ చేపడుతుండగా గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు మెటుపల్లి డిఎస్పీ ఉమామహేశ్వరరావు శుక్రవారం మల్లాపూర్ పోలీస్ స్టేషన్లో జరిగిన విలేఖరుల సమావేశంలో తెలిపారు. డిఎస్పీ కథనం ప్రకారం...మోటారుసైకిల్‌పై ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పద స్థితిలో కనిపించి పోలీసు వారిని చూసి పారిపోయే ప్రయత్నం చేయగా, అక్కడ ఉన్న మల్లాపూర్ ఎస్.ఐ కిరణ్, సిబ్బంది వారిద్దరిన అదుపులోకి తీసుకున్నారు. వారు ఆదిలాబాద్ జిల్లాకు చెందిన ఉట్నూర్, నార్నూర్ ప్రాంతానికి చెందిన వారమని చెప్పారు. నిందితులు నాంపెల్లి రామేశ్వర్ బాపురావు, మైనర్ బాలుడు ఇద్దరు కలిసి నిషేదిత గంజాయిని మల్లాపూర్ మండల పరిసర గ్రామాలలో విక్రయించడానికి వస్తున్నట్లు చెప్పారు. గంజాయి 200 గ్రాములు, రూ. 5000 విలువ కలదు. వారి వద్ద నుండి రెండు సెల్ ఫోన్‌లు, ఒక పల్సర్ మోటర్ సైకిల్ స్వాధీనం చేసుకుని వారిపైన ఎన్‌డిపిఎస్ యాక్ట్ క్రింద కేసు నమోదు చయడం జరిగిందని డిఎస్పీ తెలిపారు. గంజాయి నిందుతులను చాక చక్యంగా పట్టుకున్న మెటుపల్లి సిఐ పి.నవీన్, మల్లాపూర్ ఎస్ఐ పి.కిరణ్ కుమార్ సిబ్బందిని డిఎస్పీ అభినందించారు.

# సరిహద్దు చెక్ పోస్టు వద్ద 55 వేల నగదు పట్టివేత

**రుద్రంగి, మార్చి 29, ప్రభాతవార్త:-**



రుద్రంగి చెక్ పోస్టు వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ అశోక సరిహద్దు చెక్ పోస్టు వద్ద అప్రత్తమత్తంగా ఉంటూ క్షుణ్ణంగా తనిఖీ చేయాలని చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున శనివారం సీఐ వెంకటేశ్వర్లు రుద్రంగి చెక్ పోస్టు వద్ద వాహన తనిఖీ భాగంగా 55 వేల రూపాయల నగదు తరలిస్తున్న వ్యక్తిని పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల తనిఖీల్లో భాగంగా రుద్రంగి చెక్ పోస్ట్ వద్ద తనిఖీ చేయగా గ్రామంలోని పెట్రోల్ బంక్ ఉద్యోగి నగదు తీసుకుని వస్తుండగా పట్టుకోవడం జరిగిందన్నారు. చెందిన మరో వ్యక్తి మద్యం తరలిస్తుండగా పట్టుకోవడం జరిగిందని తెలిపారు. వాహనాలు తనిఖీ చేసి అక్రమ నగదు, మద్యం రవాణాను అరికట్టాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అశోక్, చెక్ పోస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# మానసిక స్థితి సరిగా లేని వ్యక్తి ఆత్మహత్య

**రాయికల్, ప్రభాతవార్త**

పట్టణానికి చెందిన బుస్స కళ్యాణ్‌రామ్ అనే ఇంటర్ పూర్తి చేసి మానసిక స్థితి సరిగా లేక ఇంటివద్దనే ఉంటున్నాడు. గతంలో సైతం మానసిక స్థితి సరిగా లేక డిప్రెషన్‌లో ఆత్మహత్యకు ప్రయత్నించారు. ఈ క్రమంలో ఈ నెల 28న రాత్రి సమయంలో ఇంట్లో ఎవరికీ చెప్పకుండా రాయికల్ శివారులోని ఎస్సీ కమ్యూనిటీకి చెందిన పాత కోళ్ల పారం వద్దకు వెళ్లి శరీరంపై పెట్రోల్ పోసుకొని నిప్పంటిచుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుని తండ్రి రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నారు.

# కారు ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

**కోరుట్ల, ప్రభాతవార్త**



పట్టణ శివారులోని అర్బన్‌కాలనీ సమీపంలోని జాతీయ రహదారిపై ద్విచక్రవాహనాన్ని కారు ఢీకొనగా వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం సాయం త్రం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం ఆం ధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుడివాడకు చెందిన గుడపోటి దుర్గాప్రసాద్, తన భార్య రాధతో గత కొంత కాలంగా మెట్‌పల్లి పట్టణంలో నివాసం ఉంటూ మేస్త్రి పని చేస్తున్నాడు. ఈ క్రమంలో దుర్గాప్రసాద్ తన భార్య రాధతో కలిసి కోరుట్ల నుండి మెట్‌పల్లికి వెళ్తున్నాడు. ఈ క్రమంలో మెట్‌పల్లి నుండి కోరుట్ల వైపు వస్తున్న టీఎస్ 16ఎక్స్ 7217 కారు ఢీకొంది. ఈ రోడ్డు ప్రమాదంలో భార్యభర్తలకు ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం జగిత్యాల ఏరియా ఆస ్పత్రికి తరలించినట్లు తెలిపారు.

# బిసి యువజన సంఘం అధ్యక్షుడిగా రంజిత్

**మెటుపల్లి, మార్చి 29, ప్రభాతవార్త:-**



బిసి సంక్షేమ సంఘ మెటుపల్లి డివిజన్ యువజన విభాగంగా అధ్యక్షుడు ఆర్మూర్ రంజిత్ బిసి సంక్షేమ సంఘం పట్టణ ప్రతినిదిగా బండి నాగరాజు పట్టణ డివిజన్ సంయుక్త కార్యదర్శిగా గంగుల ఉపేంద్ర మెటుపల్లి మండల ప్రదాన కార్యదర్శిగా చిలువేరి మల్లేశు, మంలత కార్యదర్శిగా మంతెన గణేష్ మెటుపల్లి మండల యువజన విభాగం అధ్యక్షులుగా చెక్కల శ్రీకాంత్ మెటుపల్లి డివిజన్ కార్యదర్శిగా చింతకుంట దేవేందర్ గార్లను నియామకం జరిగింది. జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజాల శ్రీనివాస్ గౌడ్ మరియు జగిత్యాల జిల్లా అధ్యక్షుడు బ్రహ్మాండభేరి నరేష్, ఆదేశాలు మేరకు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నల్ల వెంకటేశ్వర్లు ఈ నియామక పత్రాన్ని అందజేశారు. ఎన్నికైన వారిని పలువురు అభినందించారు. ఎన్నిక చేసినందుకు అధ్యక్షులకు జిల్లా అధ్యక్షులకు వర్కింగ్ ప్రెసిడెంట్ నల్ల వెంకటేశ్వర్లుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొమ్మల శంకర్, ఆకుల శ్రీనివాస్ ఆవుల శ్రీకాంత్, మాచర్ల సదానందం, గంగోని సురేష్, మంచాల శివ, బాసా నర్సింగరావు, డాకూరి వెంకటేశ్వర సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

**ఇబ్రహీంపట్నం, మార్చి 29, ప్రభాతవార్త:-**



ఇబ్రహీంపట్నం మండల కేంద్రంతో పాటు డబ్బా, వర్షకొండ, వేముల కుర్తి, యామాపూర్, తిమ్మాపూర్ తండా, గోధూరు గ్రామాల్లో శుక్ర వారం గుడ్‌ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. చర్చిలలో పాటలు పాడుతూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పాస్టర్లు ధైవ సందేశాన్ని అంది ంచారు. మానవుల రక్షణ కోసమే సిలువ బలియాగం చేశాడని దైవ సేవకులు వివరించారు. క్రైస్తవ భక్తులు మద్యాహ్నం వేళలో ఆలయాల్లో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సిలువపై పలికిన ఏడు మాటలను వివరించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు బాబురావు, బలిపీఠం, గిద్యోన్, జోసెఫ్, ఇమ్మానియేల్, ఉత్తమ్, ఎంపీటీసీ దేశెట్టిశాంతి, క్రైస్తవ భక్తులు డాక్టర్ శ్రీధర్, జీవన్, పురుషోత్తం, సొలోమోన్ రాజ్, పాల్గొన్నారు.

# పంట పొలాలకు సాగు నీరు అందించాలంటూ రోడ్డుపై ధర్నా

గంగాధర,ప్రభాతవార్త..

వరదకాలువకు సాగు నీరు విడుదల చేసి పంటపొలాలను కాపాడాలంటూ గంగాధరలోని కరీంనగర్‌నజగిత్యాల ప్రధానారహదారిపై మండల బిజేపి ఆద్వర్యంలో శుక్రవారం దర్నా రస్తారోకో నిర్వహించారు. గత కొద్ది రోజులుగా సాగు నీరు విడుదల చేయాలంటూ రైతులు ఆందోళనలు చేసిన కాంగ్రేస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదంటూ ప్రభుత్వానికి వ్యతిరేఖంగా నినాదాలు చేశారు. వరి పంట చివరి దశలో ఉందని వెంటనే నీటి విడుదల చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. రోడ్డుపై బైఠాయించారు. శ్రీరాంసాగర్ నుండి నీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.పోలీసులు జోక్యం చేసుకొని దర్నాను విరమింపజేశారు. ఈకార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రవణ్,వివిధ మండలాలల అధ్యక్షులు కోల అశోక్,రవిందర్‌రెడ్డి,ఓబిసి మోర్చ జిల్లా అధ్యక్షులు దూలం కళ్యాణ్,జిల్లా అధికారప్రతినిది మల్యాల వినయ్‌సాగర్, బిజేవైఎం నాయకులు సంపత్,కార్యవర్గ సభ్యులు రవిందర్‌రెడ్డి,,రాములు,మండల ప్రదాన కార్యదర్శులు పంజాల ప్రశాంత్,రేండ్ల శ్రీనివాస్, మల్లేశం,రాజు,పరుశురాములు,దాసరి అంజనేయులు,ప్రభాకర్‌రెడ్డి,మొగిళిపాలెం తిరుపతి,



మనోహర్,రాజశేఖర్,ప్రణ్‌య్,బిజేపి కార్యకర్తలు,పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే దాసరి



జూలపల్లి,ప్రభాతవార్త :

జూలపల్లి మండలం వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన పర్లపల్లి రాయమల్లు ఇటీవల మరణించగా,ఈ మేరకు శుక్రవారం రోజున వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగఢ సానుభూతి తెలిపిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కంది చొక్కారెడ్డి,వేల్పుల సందీప్,మచ్చ యాదగిరి,మంద స్వామి, రేశవేణి మల్లయ్య, దుగ్యాల వెంకట్‌రావు,పర్లపల్లి నరసయ్య,పర్లపల్లి రవి,పసునూటి రవి తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో యువత వినోద్‌కుమార్‌ను గెలిపించుకోవాలి

ప్రజల కోసం కొట్లాడే నాయకుడు వినోద్‌కుమార్
చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



గంగాధర,ప్రభాతవార్త.

త్వరలో జరుగబోయో పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్‌ఎస్ పార్టి పార్లమెంట్ అభ్యర్థి బోయిన్‌పల్లి వినోద్‌కుమార్‌ను యువత ఏకతాటిపై నిలిచి గెలిపించుకోవాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. గంగాధర మండలం బూర్గుపల్లిలో తన నివాసంలో ఆరు మండలాల యువజన,విద్యార్థి విభాగం అధ్యక్ష,కార్యదర్శులతో సమావేశం అయి మాట్లాడారు.గత ఎంపి బండి సంజయ్ కరీంనగర్‌కు చేసింది ఏమి లేదన్నారు.కాంగ్రేస్ ప్రభుత్వం రైతులను అరిగోస పెడుతుందని అన్నారు.రెండు పార్టిలకు ప్రజల ఆదరణ లేదన్నారు.పదేళ్ళ బిఆర్‌ఎస్ పాలనలో రైతులు సుభిక్షంగా ఉన్నారని అన్నారు.డిల్లిలో కొట్లాడే పార్టి బిఆర్‌ఎస్ పార్టి మాత్రమే అన్నారు. నికార్సైన పార్టి నాయకులు పార్టిని వీడిపోరని అన్నారు. యువజన విభాగం కష్టపడి పనిచేస్తూ ప్రజల్లోకి వెళ్ళాలని దిశానిర్ధేశం చేశారు.ఈ కార్యక్రమంలో ఆరు మండలాల యువజన,విద్యార్థి విభాగం అధ్యక్ష,కార్యదర్శులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ షోషల్ మిడియా నియోజకర్గ అధ్యక్ష పదవికి రాజీనామా చేసిన మ్యాక వినోద్



గంగాధర,ప్రభాతవార్త.

కొన్ని రోజులుగా బిఆర్‌ఎస్ పార్టిలో జరుగుతున్న సంఘటనలు దృష్టిలో ఉంచుకొని పార్టికోసం పనిచేసిన గుర్తింపు లేనందున షోషల్‌మిడియా చొప్పదండి నియోజకవర్గ అధ్యక్షపదవికి,క్రీయాశీల సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు మ్యాక వినోద్ తెలిపారు.కష్టపడి పనిచేసిన గుర్తింపు ఇవ్వకపోగ నిజాలు మాట్లాడే వారిని దూరం పెట్టడం లాంటి సంఘటనలు జరుగుతున్న నేపథ్యంలో బిఆర్‌ఎస్ పార్టిని వీడుతున్నట్లు తెలిపారు. పార్టిలో సముచిత స్థానం దక్కలేదని అన్నారు.

## బత్తుల రమేష్‌ను సన్మానించిన ఆలయ ధర్మకర్తలు



ఓదెల, ప్రభాత వార్త:

పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి ఆలయ కమిటి ధర్మకర్త బత్తుల రమేష్ పద్మశాలి సంఘం పెద్దపల్లి పట్టణ అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా బత్తుల రమేష్ ను ఆలయ కమిటి ధర్మకర్తలు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి ధర్మకర్తలు డాక్టర్ కె. సతీష్, చింతం వెంకట స్వామి, చింతం మొగిళి, జాతీయ చేనేత ఐక్యవేదిక వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిపల్లి సదానందం తదితరులు పాల్గొన్నారు.

## తడగొండలో చలివేంద్రం ప్రారంభం



బోయినిపల్లి, ప్రభాత వార్త:

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం తడగొండ గ్రామంలో శుక్రవారం చేపూరి లచ్చుమ్మ స్మారకార్ధం చలివేంద్రం ప్రారంభించారు. ఎండకాలంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు చేపూరి లచ్చవ్వ కుమారుడు చేపూరి మల్లయ్య తెలిపారు. ఈ నిర్వాహణను చేపూరి బ్రదర్స్ ఆధ్వర్యంలో వేసవి కాలమంతా కొనసాగించనున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజలు వాహనదారులు ప్రతి ఒక్కరు వినియోగించుకోగలరని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ చేపూరి వరలక్ష్మి, కనకయ్య, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగింపై తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో కళా ప్రదర్శనలు

- డిపిఆర్ఓ వంగరి శ్రీధర్



బోయినిపల్లి, ప్రభాత వార్త:

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలో భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సిస్టమేటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ ఎలక్ట్రోరల్ పాటిస్పేషన్ కార్యక్రమంలో భాగంగా ఓటు హక్కు వినియోగంపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడానికి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు రెండు టీంలచే నిర్వహించడం జరుగుతుందని జిల్లా సంబంధాల అధికారి వంగరి శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా బోయినిపల్లి మండలం దుంద్రపల్లి గ్రామాలలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు తమ కళా ప్రదర్శనను ప్రదర్శించారు. ఆటపాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా ఓటర్లు విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు శ్రీధర్ రెడ్డి, రాములు, పోత్తూరి రాజు, గడ్డం దేవయ్య, పుదూరి సంజీవ్, అంతడపుల ఝాన్సీ, అంతడుపుల లావణ్య, కిన్నెర శ్రీలత, అనుముల శిరీష తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## ఎన్‌టీఆర్ వెంటనే భారతరత్న బిరుదును ప్రకటించాలి



కోరుట్ల, ప్రభాతవార్త

నందమూరి తారకరామారావుకు వెంటనే భారతరత్న బిరుదును ప్రకటించాలని కోరుట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ మానుక ప్రవీణ్‌కుమార్ అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో టీడీపీ జెండావిష్కరణ చేసి, కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 42సంవత్సరాల నుండి టీడీపీలో ఎన్నో బాధ్యతలు చేపట్టిరని, ఇంతవరకు ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని, తెలుగు రాష్ట్రాల్లో అప్పటి ఉమ్మడి రాష్ట్ర ఎన్టీఆర్ కేవలం 9నెలల్లో అధికారం చేపట్టి చరిత్ర సృష్టించిన ఘనత ఎన్టీఆర్‌కు దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎనుగందుల శ్రీనివాస్, బాల మారుతి, బాదం మోహన్, నరహరి, పాతర్ల విజయ్, రమేష్, నజీర్, మహదేవ్, అంజ్న, విజయ, మల్లీశ్వరి, జ్యోతి, కవిత, పద్మ, లక్ష్మి, దివ్య, నందినీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు ఎలాంటి మధ్యవర్తులను, దళారులను నమ్మవద్దు

- ఎస్ఐ దూలం పృథ్వీరాజ్ గౌడ్

బోయినిపల్లి, ప్రభాత వార్త:



ప్రజలు ఎలాంటి మధ్యవర్తులను, దళారులను నమ్మకుండా నేరుగా పోలీస్ స్టేషన్ వచ్చి ఫిర్యాదు చేయవచ్చునని ఎస్ఐ దూలం పృథ్వీరాజ్ గౌడ్ తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం వరదవెల్లి గ్రామంలో మీకోసం ప్రోగ్రామంలో దొంగతనాల గురించి, సైబర్ క్రైం గురించి, షీ టీం గురించి, భూ తగదాల గురించి, ఎన్నికల గురించి సబ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ... ఎలాంటి పైరవీలు గానీ, మధ్యవర్తులు గాని అవసరం లేకుండా నేరుగా పోలీస్ స్టేషన్ కు వచ్చి దరఖాస్తు చేసినట్లయితే బాధితులకు తగిన న్యాయం చేస్తామని తెలిపారు.

## నియోజకవర్గ వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షులుగా శ్రీకాంత్

పాలకుర్తి, ప్రభాత వార్త:



పాలకుర్తి మండలానికి చెందిన రానాపూర్ గ్రామస్తుడు దండుగుల శ్రీకాంత్ మంథని నియో జకవర్గం వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షునిగా నియామకమయ్యారు. ఈ మేరకు వడ్డెర సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి అయిత మల్లు శ్రీకాంత్ నియామకం ఉత్తర్వులు జారీ చేశారు. గత కొద్ది రోజులుగా వడ్డెర సంఘం బలోపేతం కొరకు మండలంలో శ్రీకాంత్ పనిచేస్తున్నారు. ఈయన సేవలను గుర్తించి జిల్లా కమిటి సిఫార్సు మేరకు శ్రీకాంత్‌ను నియోజకవర్గం అధ్యక్షునిగా ఎంపిక చేశారు. తన నియామకం కొరకు సహకరించిన జిల్లా కమిటి నాయకులకు శ్రీకాంత్ కృతజ్ఞతలు వ్యక్తం చేశారు.

# కుల వృత్తుల సంక్షేమానికి కాంగ్రెస్ సర్కార్ భరోసా

**నాయి బ్రాహ్మణ సంఘం కార్యవర్గ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతిలక్ష్మణ్**

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అన్ని కుల వృత్తులను ప్రోత్సహించేలా ప్రజలందరికీ సంక్షేమ పథకాలు చేపడుతున్నారని మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని నాయిబ్రాహ్మణ ఫంక్షన్ హాల్‌లో నాయిబ్రాహ్మణ సంఘ అధ్యక్షులు పెండెం మహేంధర్‌తో పాటు నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ నూతన కార్యవర్గం నాయిబ్రాహ్మణ సేవా కార్యవర్గం సభ్యులకు చైర్‌పర్సన్ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని కుల సంఘాలను సమదృష్టితో చూస్తూ అన్ని వర్గాలను బలోపేతం చేయడానికి సిఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తారని తెలిపారు. కుల సంఘాలకు లబ్దిచేకూరే విధంగా ప్రయత్నం చేస్తానని తెలిపారు. నాయిబ్రాహ్మణ సంఘంకు మాపూర్తి మద్దతు, సహకారం తప్పక ఉంటుందని తెలిపారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ప్రభుత్వం అందిస్తుందని, సంఘ సభ్యులకు భరోసా కల్పిస్తామని పేర్కొన్నారు. చైర్‌పర్సన్ జ్యోతిని అధ్యక్షులు పెండెం మహేంధర్‌ను సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మిదేవేంధర్‌రెడ్డి, నాయిబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పెండెం మహేంధర్, ప్రధాన కార్యదర్శి రాచ్చమల్ల శ్రీనివాస్, ఉపాధ్యాక్షులు మరిపెల్లి గంగరాజాం, సహాయ కార్యదర్శి మ్రరిపెల్లి సాగర్, కోశాధికారి రాచర్ల శ్రీనివాస్, డైరెక్టర్లు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త
జగిత్యాల, సారంగపూర్, భీర్‌పూర్, మల్యాల, కోడిమ్యాల,భీమారం

## ఎంపి అభ్యర్థుల గెలుపు కోసం కాంగ్రెస్ సేవాదళ్ కృషి

**కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు అందే మారుతి బాపూజీ**




జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపి అభ్యర్థుల గెలుపు కోసం కాంగ్రెస్ ఎంపి అభ్యర్థుల గెలుపు కోసం కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో పూర్తిస్థాయిలో ప్రచార కార్యక్రమం చేపట్టి వారి గెలుపు కోసం కృషి చేస్తామని కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు అందే మారుతి బాపూజీ అన్నారు. శుక్రవారం జగిత్యాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కెసిఆర్ నియంతృత్వ పాలనకు చరమగీతం పాడి ప్రజా ప్రభుత్వానికి తెలంగాణ ప్రజలు పట్టం కట్టారని తెలిపారు. ఆరు గ్యారెంటీల అమలు కోసం చిత్తశుద్ధితో కృషిచేస్తున్న కాంగ్రెస్‌పార్టీని రాబోయే ఎన్నికల్లో కూడా ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. నిజామాబాద్, పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థుల గెలుపు కోసం సేవాదళ్ కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ ఆదేశాలతో జిల్లాలోని మూడు అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులను నియమించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ధర్మపురి నియోజకవర్గ అధ్యక్షులుగా చిల్వాకోడూర్‌కు చెందిన చొప్పదండి చంద్రయ్యను, జగిత్యాల, కోరుట్ల, నియోజకవర్గ అధ్యక్షులుగా ఎండి నాసర్‌ను నియమించడం జరిగిందన్నారు. వీరి నియామకానికి సహకరించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## గుడ్ ఫ్రైడే సందర్బంగా ప్రత్యేక ప్రార్థనలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :

గుడ్‌ఫ్రైడే సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేక ప్రార్థనలు జరుపుకుంటుండగా గొల్లపల్లి మండలంలోని ఆయా గ్రామాలలోని చర్చిలతో సర్వ మానవాళి కోసం సిలువ మరణం పొందిన ఏసుక్రీస్తు ప్రేమను వాత్సల్యాన్ని కొనియాడుతూ, ఏసుక్రీస్తు సిలువ కార్యమునకు కృతజ్ఞతలు తెలుపుతూ గుడ్‌ఫ్రైడే సందర్భంగా గొల్లపల్లి మండలంలోని చర్చిలలో క్రైస్తవ సోదరి సోదరులు శుక్రవారం ప్రత్యేక ఆరాధన కార్యక్రమాలను నిర్వహించారు. ఉపవాస ప్రార్థనలతో మండలంలో అన్ని చర్చిలలో క్రైస్తవులు ఆరాధన కార్యక్రమంలో నిమగ్నమయ్యారు. ఏసుక్రీస్తు ఆత్మార్పణను, సిలువ వేయబడిన తర్వాత ఏసుక్రీస్తు చెప్పిన ఏడు మాటలను, మానవాళి శ్రేయస్సు కోసం క్రీస్తు చేసిన ప్రబోధనలను పాస్టర్లు సుధాకర్, సత్యానందం, ప్రసాద్‌లు గుడ్ ఫ్రైడే సందర్భంగా ఆరాధన కార్యక్రమాల్లో సుదీర్ఘంగా వివరించారు. గుడ్‌ఫ్రైడే సందర్భంగా ఏసుక్రీస్తును ఆరాధిస్తూ ప్రార్థనలు చేశారు. శనివారం క్యాండిల్స్ డే, ఆదివారం ఈస్టర్ సందర్భంగా ప్రత్యేక ఆరాధన కార్యక్రమాలు, ప్రార్థనలు నిర్వహిస్తారని తెలిపారు.



## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తికి తీవ్రగాయాలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



మండలంలోని రాఘవ పట్నం రోడ్డులో బుధ్వారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో రాపల్లి గ్రామానికి చెందిన అంజ య్యకు తీవ్ర గాయాల య్యాయి. అంజయ్య తెలిపిన వివరాల ప్రకారం గొల్లపల్లి మండలం రాపెల్లి గ్రామానికి చెందిన అంజయ్య భవన నిర్మాణ పనులు ముగించుకొని రాఘవపట్నం నుండి రాపల్లికి వెలుతుండగా గొల్లపల్లి శివారులో ఎదురుగా వేగంగా వచ్చిన గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో బైక్‌పై నుండి కిందపడడంతో తీవ్రంగా గాయపడగా గమనించిన స్థానికులు 108 ద్వారా జగిత్యాల ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. కాలు, చెయ్యి విరిగి ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు అంజయ్య తెలిపారు.

## ధర్మపురిలో టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ధర్మపురి, ప్రభాతవార్త :



తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్ని ధర్మపురి మండల కేంద్రంలో స్థానిక టిడిపి నాయకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అలాగే ఉమ్మడి రాష్ట్రానికి ఎన్టీఆర్ చేసిన సేవల్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఉప్పుల రామకృష్ణయ్య, తిరుమందాస్ శ్రీనివాస్, రాజశేఖర్, ప్రభాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలి

**–కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కృష్ణారావు**



మెటుపల్లి, మార్చి 29, ప్రభాతవార్త:-

క్రీడల్లో గెలుపోటములు సహజమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పేర్కొన్నారు. మల్లాపూర్ మండల కేంద్రంలో శుక్రవారం మల్లాపూర్ ప్రీమియం లీగ్ మ్యాచ్‌ను కృష్ణాఆరవు టాస్ వేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...క్రీడల్లో, రాజకీయాల్లో గెలుపోటములు సహజమని వీటిని సమానంగా స్వీకరించ ముందుకు వెళ్ళాలని అన్నారు. ఎన్నికల్లో ఓటమి అయినా ప్రజాక్షేత్రంలో తాము ప్రజాసేవ కోసం ముందున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు శ్రీనివాసరెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రదాన కార్యదర్శి రాజోజి సదానంద చారి, స్థానిక కాంగ్రెస్ నాయకులు మరిపెళ్ళి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు లేని యువతి వివాహానికి అండగా..



గొల్లపల్లి, ప్రభాతవార్త :

తల్లిదండ్రులను కోల్పోయిన పేద యువతి వివాహానికి దాతలు అండగా నిలుస్తున్నారు. మండలంలోని ఇస్రాజ్‌పల్లి గ్రామానికి చెందిన పురాణం స్రవంతి తల్లిదండ్రులు ఆమె చిన్నతనంలోనే మరణించగా అమ్మమ్మ వద్దె ఉంటుంది. అమ్మమ్మ లచ్చవ్వ కూలీ పనులుచేసి పెంచి పెద్ద చేసింది. ఈ క్రమంలో మల్లాపూర్ మండలం దాంరాజ్పల్లికి చెందిన యువకుడితో స్రవంతి వివాహం ఎప్రిల్ 4న నిశ్చయమవగా వారి ఆర్థిక పరిస్థితిని గమనించిన మానవతావాదులు వారికి అండగా మేమున్నాం అంటూ ముందుకు వస్తున్నారు. గొల్లపల్లి తాజా మాజీ సర్పంచ్ మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్‌రెడ్డి రూ.10 వేలు, ఇస్రాజ్‌పల్లి మాజీ సర్పంచ్ చిర్ర గంగాధర్ 5 వేలు, మాజీ ఉపసర్పంచ్ కొండ వెంకటేష్ గౌడ్ 5 వేలు, త్రికుటాలయం గాయత్రి సేవా సమితి తరపున లక్ష్మణ స్వామి 5 వేలు, బట్టలు అందించారు. వివాహానికి ఆర్థిక సహకారం అందించిన దాతలకు స్రవంతి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ అమ్మానాన్నలు లేని స్రవంతి వివాహానికి ఆర్థికసహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ,తాజా మాజీ సర్పంచులు చిర్ర గంగాధర్, రేవెళ్ల సత్యనారాయణ, మాజీ ఉపసర్పంచ్ కొండ వెంకటేష్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు పురంశెట్టి వెంకటేశం, నేరెళ్ల మహేష్, నల్ల విక్రమ్, గ్రామస్తులు సాన కొంరయ్య డా. లక్ష్మణ్, సంకటి చంద్రశేఖర్, శ్రీరాముల మల్లయ్య, కనగిరి గంగారెడ్డి పాల్గొన్నారు.

## గుండు మల్లన్న స్వామి ఆలయ ప్రతిష్ట ఉత్సవాలు

**ఎప్రిల్ 1 నుండి 10వ తేది వరకు ఉత్సవాలు**

గొల్లపల్లి, ప్రభాతవార్త :



గుండు మల్లన్న స్వామి ఆలయ ప్రతిష్ట, మహా సంప్రోక్షణ ఉత్సవాలు ఏప్రిల్ 1వ తేది నుండి 10వ తేది వరకు ఉత్సవాలు జరుగుతాయి. మండలంలోని తిర్మలాపూర్ (పిడి) గ్రామ గుండు మల్లన్న స్వామి ఉత్సవాలు శ్రీమాన్ డా.సింహాచలం శ్రీనివాసచార్యులు బారద్వాజసల ప్రత్యేక్ష పర్యవేక్షణ వైదిక నిర్వహణలో 1వ తేది నుండి 3వ తేది వరకు స్వామి వారి గంగస్నానం ప్రత్యేక పూజలు, గణపతి పూజ, పుణ్యాహవచనం, అఖండ దీపాహారతి, అరణీమదనం, అగ్ని ప్రతిష్ట, యాగశాల, స్థాపిత దేవత హవనం, సామూహిక కుంకుమార్చన, శివనామ స్తోత్రారాధన కార్యక్రమాలు నిర్వహిస్తారు. 4వ తేది శ్రీనంది మల్లన్న స్వామి ఆలయ మూర్తుల శిఖర నంది, హనుమాన్ దేవాలయంలో నవగ్రహ చక్ర ప్రతిష్ట, యంత్ర బింబ ప్రాణ ప్రతిష్ట, మహపూర్ణహుతి కార్యక్రమాలు అనంతరం తీర్థ ప్రసాద వితరణ, 5వ తేది నుండి 8వ తేది వరకు నిత్య పూజలు, 9వ తేది ఎడ్ల బండ్ల శోభాయాత్ర, 10వ తేది ఎడ్ల బండ్ల పోటీలు గుండు మల్లన్న స్వామి పట్నాలు, బోనాలు సాయంత్రం అగ్ని గుండాల కార్యక్రమాలతో ఉత్సవాలు ముగుస్తాయని ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తెలిపారు. ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్నందున భక్తులు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేశామని అలాగే ప్రతి రోజు అన్నదానం, త్రాగునీరు ఏర్పాటు చేసినట్లు కమిటీ సభ్యులు, గ్రామస్తులు, నిర్మాణ నిర్వహణ బృందం సభ్యులు తెలిపారు.

# ఠాణాలో ఫిర్యాదు చేసి..ఐదురోజులైనా పట్టించుకోని పోలీసులు

## -బాధితురాలి ఆరోపణ

మిర్యాలగూడ, మార్చి 29 ప్రభాతవార్త



మిర్యాలగూడ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసి ఐదురోజులు గడిచినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, నిందితులపై ఎఫ్‌ఆర్‌ఐ నమోదు చేయడం లేదని మిర్యాలగూడ మండలం కొత్తసామ్యతండాకు చెందిన ఓగిరిజన యువతి ధనావత్ జ్యోతి ఆరోపించారు. శుక్రవారం స్థానిక అమరవీరులసూప్థం వద్ద ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అమె మాట్లాడుతూ ఈనెల 25న హోలీపండుగ సందర్భంగా అకారణంగా తనపై ధనావత్ చందు, సైదా, కుమార్, వనితతో పాటు పలువురు తనపై ఘర్షణపడి దాడి చేశారని, ఈ విషయమై నిలదీయడంతో వారు మిర్యాలగూడ నుండి కొందరు దుండగులను పిలిపించి తమపై కర్రలు, రాళ్లతో తీవ్రంగా దాడి చేయడంతో తలకు, చేతులుకు గాయాలయ్యాయని, తమ కేకలు విని గ్రామస్తులు అక్కడికి చేరుకోవడంతో దుండగులు కారు వదిలి వెళ్లిపోయారన్నారు. గాయాలపాలైన తనను అసుపత్రికిలో చేర్పించి చికిత్స చేయించారని తెలిపారు. ఈ విషయమై అదే రోజు మిర్యాలగూడ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ నేటి వరకు ఎలాంటి ఎఫ్‌అర్ఐ నమోదు చేయలేదని, తమనే బెదిరిస్తున్నారని అవేదన వ్యక్తం చేసింది. గ్రామంలో ధనావత్ చందు తమపై బెదిరింపులకు పాల్పడుతున్నాడని, అతని వల్ల తనకు ప్రాణహాని ఉందని, తమ కుటుంబానికి న్యాయం చేయకపోతే జిల్లా ఎస్‌పికి పిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. అమె వెంట ధనావత్ సైదా, మంగాలున్నారు. ఈ విషయమై మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ నరేష్‌ను వివరణ కోరగా హోలీ పండుగ రోజు ఘర్షణ పడిన మాట వాస్తవమేనని, ఇరువర్గాల వారు మాట్లాడు కుంటామని చెప్పారన్నారు. లేని పక్షంలో ఇరువర్గాలపై కేసు నమోదు చేస్తామన్నారు.

# అధైర్య పడొద్దు..అండగా ఉంటాం, మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

## నియోజకవర్గస్థాయి బిఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం

మిర్యాలగూడ, మార్చి 29 ప్రభాతవార్త





అధికారం శాశ్వతం కాదని..పార్టీ పటిష్టతకు కార్యకర్తలే బలమని, వారికి అన్ని విధాలా అండగా ఉంటామని అధైర్య పడవద్దని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శుక్రవారం స్థానిక రెడ్డికాలనీలో పార్టీ నియోజకవర్గస్థాయి కార్యాలయాన్ని నల్లగొండ పార్లమెంట్ పార్టీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు తిప్పన విజయసింహారెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్‌తో ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎన్నికల్లో గెలుపు, ఓటములు సహజమని, నియోజకవర్గంలో పార్టీ పటిష్టత కొరకు తన శక్తివంచన లేకుండా కృషి చేయడంతో పాటు పార్టీ కార్యాలయంలో అందరికి అన్ని వేళలా అందుబాటులో ఉంటూ అండగా నిలుస్తానన్నారు. నియోజకవర్గంలో పార్టీ సంస్థగా పటిష్టంగా ఉందని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు పార్టీ శ్రేణులు సమిష్టిగా పనిచేయాలన్నారు. అనంతరం పార్టీ లోక్‌సభ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి, టిఆర్ఎస్ అధినేత కె.చంద్రశేఖర్‌రావు నాయకత్వంలో రాష్ట్రంలో పార్టీ బలంగా ఉందని, కాంగ్రెస్ పార్టీ అరాచకాలు అగడాలను అరికట్టడంలో పార్టీ శ్రేణులకు అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ నారాయణరెడ్డి, నల్లగొండ జిల్లా మాజీ రైతు బంధు అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎన్‌బిఅర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ప్రదానకార్యదర్శి బోగవెల్లి వెంకట రమణచౌదరి(బాబి), వైస్ఎ ఒపిపి అమరావతి సైదులు, బిఅర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సైదులు యాదవ్, పాలుట్ల బాబయ్య, కరుణా కర్‌రెడ్డి, అలగడప పిఎసిఎస్ చైర్మన్ వెలి శెట్టి రామకృష్ణ, నాయకులు పునాటి లక్ష్మిన ారాయణ, ధనావత్ చిట్టిబాబ ఎనా యక్, సంపత్, నామిరెడ్డి యాద గిరి రెడ్డి, అధికారప్రతినిధి పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, వింజం శ్రీధర్, సంక్రాంతి లక్ష్మణ్‌రావు, సాధినేని శ్రీనివాస్‌రావు, ఎండి షాయబ్, ఎంపిటిసి సుజాతబాలునాయక్, మాజీ తాజా సర్పంచులు చౌగాని బిక్షంగౌడ్, పాశం నర్సింహ్మారెడ్డి, ఎలకాని సుజాతరమణ, బోగబోయిన రాజుయాదవ్, ధనావత్ సైదానాయక్, భాణావత్ లలితాసక్రునాయక్, కౌన్సిలర్లు, వివిధ మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

నేరేడుచర్లటౌన్ మార్చి 29 ప్రభాతవార్త



నేరేడుచర్ల మండలం, పట్టణంలో గుడ్ ఫ్రైడేని అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. నేరేడుచర్ల ముని సిపాల్టీ పరిధిలోని రామాపురంలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు నిర్వహించారు. ఏసుక్రీస్తు సిలువను మోసే కార్యక్రమం నేరేడుచర్ల నుండి శాంతినగర్ మీదుగా రామాపురం గ్రామంలో 14 స్థలాల సిలువ మార్గాన్ని క్రైస్తవసోదరులందరు ఉపవాస దీక్షతో భక్తి ప్రవత్తులతో శాంతియుతంగా నిర్వహించారు. చర్చి ఫాదర్ సాగర్‌రాజు యేసుక్రీస్తు మానవాళి పాపాల కొరకు తన రక్తాన్ని చిందించి కల్వరిలో శిలువపై తన ప్రాణాలు అర్పించాడని దానికి చిహ్నంగా మనం గుడ్ ఫ్రైడే వేడుకను జరుపుకుంటున్నామని పవిత్రమైన ఈ శుక్రవారంనుండి అందరు సోదర ప్రేమ కలిగి ఉండాలని, శాంతియుతమైన జీవితాన్ని జీవించాలని, ఒకరికొకరు సహాయం చేసుకోవాలని, ఏసుక్రీస్తు చూపిన శాంతియుత మార్గంలో జీవించాలని తెలిపారు. మండలంలోని దిర్శించర్ల గ్రామంలో చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి రాపోలు నర్సయ్య, క్రైస్తవ గుడి పెద్దలు చింతమల్ల సైదులు, వేముల ఫ్రాన్సిస్, పాశం లూకాస్, గండమల్ల పాపయ్య, కొమ్మారెడ్డి ప్రకాశ్‌రెడ్డి, పసల బర్థలోము, కొదమగుండ్ల బాలస్వామి, కొదమగుండ్ల శ్రీను, వేముల రవి, వేముల వినోద్, రామాపురం క్రైస్తవులు పాల్గొన్నారు.

# క్రీస్తు చూపిన మార్గంలో పయనించాలి

## ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, మార్చి 29 ప్రభాతవార్త



గుడ్‌ఫ్రైడే వేడుకలను శుక్రవారం మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా క్రిష్టియన్లు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మిర్యాలగూడ మండలం ఉట్లపల్లి గ్రామంలో పరిశుద్ధాత్మ అగ్నిమినిస్ట్రీస్‌చర్చిలో జరిగిన ప్రత్యేక ప్రార్థనలకు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్) ముఖ్యఅతిథిగా హాజరుకాగా ఫాస్టర్లు దీవెనలు చేశారు. ప్రార్థనల అనంతరం ఎమ్మెల్యే గుడ్‌ఫ్రైడే శుభాకాంక్షలు తెలిపి క్రీస్తు చూపిన మార్గంలో పయనించాలని కోరారు.

# ఘనంగా టిడిపి అవిర్భావ దినోత్సవ వేడుకలు



మిర్యాలగూడ,మార్చి 29 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ 42వ అవిర్భావ దినోత్సవ వేడుకలు శుక్రవారం మిర్యాలగూడలో ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ ఇంచార్జి బంటు వెంకటేశ్వర్లు స్థానిక పార్టీ కార్యాలయంలో టిడిపి జెండా అవిష్కరించి నాయకులు, కార్యకర్తలు స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పేదలు బడుగు బలహీనవర్గాల అభివృద్ధి కాంక్షిస్తూ స్వర్గీయ నందమూరి తారక రామారావు పార్టీ స్థాపించినట్లు పేర్కొన్నారు. 2లకే బియ్యం, ఎస్‌సి,ఎస్‌టి,బిసిలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించిన ఎన్టీఅర్ స్ఫూర్తితో చంద్రబాబునాయకుడు సారథ్యంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో పార్టీ ప్రజలకు రాజకీయంగా అందుబాటులో సాగుతుందన్నారు. టిడిపి పట్టణ కన్వీనర్ వడ్డెబోయిన శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాయకులు నసీరొద్దీన్‌బాబా, చిలుకల వెంకన్నయాదవ్, అనంతరాములు, చవల వెంకటేశ్వర్లు,ప్రభాకర్, సత్యనారాయణ, కాంతాచారి, వెంకట్‌రెడ్డి, నవీన్, శోభన్ తదితరులు పాల్గొన్నారు.

# గాదరి అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి

## :రామలింగయ్యయాదవ్



మిర్యాలగూడ, మార్చి 29 ప్రభాతవార్త

నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డిపై గాదరి కిషోర్ అనుచితవ్యాఖ్యలు మానుకోవాలని పిసిసి నాయకులు పగిడి రామలింగయ్యయాదవ్, మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నర్సింగ్ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం స్థానికకాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ దొంగనోట్లు, ఇసుకదందా చేసి ప్రజల వ్యతిరేకత కూడ గట్టుకున్న కిషోర్ కాంగ్రెస్ అభ్యర్థి గురించి మాట్లాడడం సిగ్గు చేటన్నారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు జిల్లా అధ్యక్షులు నాగార్జున, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు షేక్ ఇమ్రాన్, వెంకటేశ్వర్లు, ఎన్ఎస్‌యు, యువజన కాంగ్రెస్ నాయకులున్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మిర్యాలగూడ, మార్చి 29

ప్రభాతవార్త



మిర్యాలగూడ మండలంలోని నందిపాడ్ సబ్‌స్టేషన్ పరిధిలో ఈనెల 30న శనివారం ఉదయం 9గంటల నుండి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయన్నుట్లు మిర్యాలగూడ మండల విద్యుత్ ఎఇ అమంసింగ్‌నాయక్ తెలిపారు. శుక్రవారం స్థానికంగా అయన మాటల్లాడుతూ 33/కెవి విద్యుత్ లైన్ కింద ఉన్న చెట్ల కొమ్మలను తొలగించేందుకు మిర్యాలగూడ మండల సబ్‌స్టేషన్ పరిధిలోని చిల్లాపురం, చిల్లాపురంతండా, శాంతినగర్, ఐలాపురం, కుంటకిందితండా, వాటంట్యాంక్‌తండా, నందిపాడ్, రవీంద్రనగర్ గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ గృహ, వాణిజ్య వినియోగదారులు, రైతులు విద్యుత్ సిబ్బందికి, అధికారులకు సహకరించాలన్నారు.

# ముంపు గ్రామాల సమస్యల పరిష్కారానికి కృషి

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**- కాంగ్రెస్ పార్టీలో చేరిన రుద్రావరం ఎంపిటిసి**



**వేములవాడ రూరల్, ప్రభాత వార్త:** ముంపు గ్రామాల సమస్యలపై ఎన్నో రాజీలేని పోరాటాలు చేశామని, ప్రస్తుతం వాటన్నింటిని పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్దాం అని ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ తెలిపారు. గురువారం వేములవాడ అర్బన్ మండలం సంకెపల్లి, శభాష్ పల్లి గ్రామాల్లో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. వేములవాడ అర్బన్ మండలం రుద్రావరం ఎంపిటిసి గాలిపల్లి సువర్ణ స్వామి, రుద్రావరం గౌడ సంఘం అధ్యక్షుడు పార్వతి వేణు, నాగుల మనోహర్ పార్వతి సాయిలు, రుద్రావరం గౌడ సంఘం యువత అధ్యక్షుడు గాలిపల్లి బాబు, వంకాయల మహేష్‌ల ఆధ్వర్యంలో సుమారు 200 మంది ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మొదటిసారిగా సంకెపల్లి, శభాష్ పల్లి గ్రామాలకు వచ్చిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను గ్రామస్థులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాస్ మాట్లాడుతూ.... గత ఎన్నికల సమయంలో మీ ముందుకు నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని వచ్చానని, మీరు నాపై నమ్మకం ఉంచి నన్ను వేములవాడ ఎమ్మెల్యేగా గెలిపించినందుకు మీకు రుణపడి ఉంటానని అన్నారు. గతంలో చెప్పినట్లుగానే మీలో ఒకడిగా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. 2014 లో మిగులు బడ్జెట్ గా ఉన్న రాష్ట్రాన్ని నేడు అప్పులకుప్పగా మార్చిన ఘనత టిఆర్ఎస్ పార్టీదని, కేవలం బ్యాంక్‌లకు ప్రతి ఏటా 70వేల కోట్లు చెల్లిస్తామని అన్నారు. ప్రజల మద్దతుతో ఏర్పడిన ప్రజా ప్రభుత్వంపై బావ, బామ్మర్దులు కేసీఆర్, కేటిఆర్ ప్రభుత్వం కూలిపోవాలని శాపనార్థాలు పెడుతున్నారని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడుతూ భార్యాభర్తల మాటలు, వ్యాపారస్తుల మాటలు, సినిమా, ప్రముఖులు, రాజకీయ నాయకులు, ఆఖరికి నా ఫోన్ కూడా ట్యాప్‌చేశారని ఆరోపించారు. బతుకమ్మను తానే కనిపెట్టినట్లుగా కవిత చేసిందని, ప్రస్తుతం లిక్కర్‌స్కామ్ లో అరెస్టు చేసి తీహార్ జైల్ లో ఫోర్జరీ, ఛీటింగ్ కేసులో ఇరుక్కున్నారని అన్నారు. పక్కన ఎల్లంపల్లి ప్రాజెక్టు, ముంపు గ్రామాలకు ఎలాంటి ఉపాధి పరిశ్రమలు తేలేదన్నారు. గతంలో సెస్ లో అవినీతి అక్రమాలు 100 కోట్లు కుంభకోణం జరిగిందని మాట్లాడి, సెస్ లో ఉన్న అవినీతిని బయటకు తీస్తా అని, వారు ఇప్పుడు మళ్ళీ మా ప్రభుత్వ వద్దకు రావడం వెనుక ఉన్న మతలబు జరిగిందని ప్రశ్నించారు. సెస్ ను ఈఆర్‌సి ట్రాన్స్ కో లో విలీనం చేయాలని వస్తే అదే రోజు ప్రభుత్వ పెద్దలతో మాట్లాడనని గుర్తు చేశారు. సెస్ ను కాపాడుకునే బాధ్యత మనందరిపై ఉందన్నారు. అనుపురం గ్రామంలో మహిళా తల్లులకు కుట్టు మిషన్ శిక్షణ శిబిరంలో 1465 మంది శిక్షణ తీసుకుంటున్నారని అన్నారు. శిక్షణ అనంతరం కుట్టు మిషన్లు ఇవ్వడంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో యూనిఫాంలో కుట్టే బాధ్యత ఇప్పించడం జరుగుతుందన్నారు. ముంపు గ్రామాల నిర్వాసిత ప్రజలు పడుతున్న కష్టాలు తెలుసుకోవడానికి ప్రస్తుతం సిఎం రేవంత్ రెడ్డి గతంలో పిసిసి అధ్యక్షుని హోదాలో పాదయాత్ర చేస్తున్న సమయంలో ముంపు గ్రామాల పరిధిలో నిద్ర చేసి అక్కడి ప్రజలకు ధైర్యాన్ని నింపారని గుర్తు చేశారు. ఎన్నికల తర్వాత స్పెషల్ ప్యాకేజీ తీసుకుని ముంపు గ్రామాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యల పై పార్లమెంట్ లో గళం ఎత్తుత



**- గోమాస శ్రీనివాస్**

**పాలకుర్తి, ప్రభాత వార్త:** కార్మికుల సమస్యల పై పార్లమెంట్ లో గళం ఎత్తుతామని బిజెపి పార్లమెంట్ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ అన్నారు. మండలంలోని కేశోరాం సిమెంట్ కంపెనీ కార్మికులను తన ప్రచార పర్వంలో భాగంగా శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా ఆయన కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ.... గత 40 సంవత్సరాల నుండి పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో సమస్యల పరిష్కారం కొరకు తన వంతు ప్రయత్నం చేస్తున్నానని అన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతం కార్మికుల సమస్యలపై తన అవగాహన ఉందని అన్నారు. ముఖ్యంగా కేశోరాం కంపెనీ కార్మికుల సమస్యల పైన గత పాలకులు ఎవరు మాట్లాడలేదని అన్నారు. సిమెంట్ కంపెనీ కార్మికులకు న్యాయం జరిగే విధంగా పార్లమెంట్ లో మాట్లాడతానని, వారి వయోపరిమితి పెంచే విధంగా కృషి చేస్తానని అన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో పారిశ్రామికంగా దేశం అన్ని రంగాల్లో ముందుకు పోతుందని పేర్కొన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరచడానికి తనను గెలిపించాలని కార్మికులను కోరారు. అనంతరం ఆయన మండలంలోని పాలకుర్తి, ఈసాల తక్కలపల్లి ఉపాధి హామీ కార్మికులను కలిసి వారి సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి సంధ్యారాణి, కందుల పోచంతో పాటు పాత దేవేందర్, తిరుమల చారి, వాసాల పద్మ, మెరుగు నరేష్, గండికోట కుమార్, తిప్పని రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని నర్సరీలు కన్నాల నర్సరీతో పోటీపడాలి

**- చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ ప్రభాకర్**

**పాలకుర్తి, ప్రభాత వార్త:** అన్ని నర్సరీలు కన్నాల నర్సరీతో పోటీపడాలని చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ ప్రభాకర్ (ఐఆర్ఎస్) అన్నారు. కన్నాల నర్సరీని చీఫ్ కన్జర్వేటివ్ ఆఫ్ ఫారెస్ట్ డాక్టర్ బి. ప్రభాకర్ శుక్రవారం పరిశీలించారు. రాజీవ్ రహదారి ఫ్లైఓవర్ దగ్గరలో ఉన్న నర్సరీని ఆయన పరిశీలించారు. నర్సరీలో పెరుగుతున్న మొక్కలను చూసి ఆయన సంతోషం వ్యక్తం చేశారు. నర్సరీ ఎదుగుదలకు అధికారులు తీసుకున్న చర్యలను అభినందించారు. కాళేశ్వరం జోన్ లో కన్నాల నర్సరీ రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు రావడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. అన్ని నర్సరీలు కన్నాల నర్సరీతో పోటీపడాలని ఇతర సెక్షన్ అధికారులకు సూచించారు. గతంలో గవర్నర్ కూడా ఈ నర్సరిని పరిశీలించి ఇక్కడ మొక్కలు నాటిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. వర్షాకాలంలో చేపట్టబోయే హరితహారానికి ఇప్పటి నుంచి ప్రణాళికలు తయారు చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి శివయ్య, రేంజర్ నాగయ్య, రామగుండం సెక్షన్ ఆఫీసర్ రహమతుల్లా ఖాన్, కన్నాల బీట్ ఆఫీసర్ పి. రమేష్ కుమార్ పాల్గొన్నారు. మరోవైపు హైదరాబాద్ దూలపల్లి ఫారెస్ట్ అకాడమీలో శిక్షణ పొందుతున్న 33 జిల్లాలకు చెందిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ల 34వ బ్యాచ్ శిక్షణ బృందం కన్నాల నర్సరీని శుక్రవారం సందర్శించారు. వారి శిక్షణలో భాగంగా దూలపల్లి అకాడమీ అధికారులు కన్నాలకు తీసుకువచ్చారు. క్షేత్రస్థాయిలో నర్సరీ ఏర్పాటుకు తీసుకోవాల్సిన చర్యలను వారికి వివరించారు. ఈ సందర్భంగా శిక్షణ నిమిత్తం వచ్చిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ల బృందం రామగుండం సెక్షన్ అధికారుల కృషిని అభినందించారు.





# జీవన భృతి వెంటనే అమలు చేయాలి

**ఐద్వా జిల్లా కార్యదర్శి విమల**



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఐద్వా కార్యదర్శి విమల డిమాండ్ చేశారు. శుక్రవారం సిఐటియు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో విమల మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో వంద రోజుల్లో అర్హులైన వాళ్లందరికి 4వేల జీవన భృతి అందిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని అధికారంలోకి వచ్చిన జీవన భృతి విషయాన్ని సిఎం మాట్లాడడం లేదని అన్నారు. నెలకు ఇచ్చే 2వేల రూపాయలు అందించడం లేదని అన్నారు. పెన్షన్ రాకపోవడం వల్ల వృద్ధులకు ఆధారపడినటువంటి వారందరూ అధికంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మహిళ సంఘాలకు ప్రభుత్వం నుండి రావల్సినటువంటి వడ్డి డబ్బులు విడుదల చేయడం లేదని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైన వెంటనే విడుదల చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేని బ్లాక్ స్టిక్కర్లు తొలగింపు



**రామగిరి-ప్రభాతవార్త:** రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో గల పన్నూర్ ఎక్స్ రోడ్ లో ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు మంథని సీఐ వెంకటేశ్వర్లు, రామగిరి ఎస్సై సందీప్ కుమార్, సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ నిర్వహించారు. వాహన తనిఖీల్లో భాగంగా కార్లు మరియు ఇతర వాహనాల విండో గ్లాస్ లకు బ్లాక్ స్టిక్కరింగ్ గల వాహనాలను ఆపి వాటికి ఫైన్ వేసి బ్లాక్ స్టిక్కరింగ్ ను అక్కడే తొలగించారు. అదేవిధంగా వాహన దారులు బ్లాక్ స్టిక్కర్లు ఉపయోగించిన మరియు అనుమతి లేకుండా సైరన్ ను ఉపయోగించిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంథని సీఐ తెలిపారు.

# కబరస్థాన్ లో చేతి పంపును ఏర్పాటు చేయించిన శేఖర్



**మల్యాల, ప్రభాత వార్త:** మల్యాల మండల కేంద్రంలోని 16 వార్డులో కబరస్థాన్ వద్ద నీటి వసతి లేక ఇబ్బందులు పడుతున్నట్లు ముస్లీం సోదరులు పేర్కొనడంతో మండల కేంద్రంకు చెందిన దొంతరవేణి శేఖర్ సుమారు రూ. 65 వేల వ్యయంతో చేతి పంపును ఏర్పాటు చేయించారు. ఈ మేరకు శుక్రవారం ముస్లీం సోదరులతో దొంతరవేణి శేఖర్, సోదరుడు దొంతరవేణి గంగాధర్ లు కలిసి చేతి పంపును ప్రారంభించారు. నీటి వసతి కొరకు చేతి పంపు ఏర్పాటు చేయించినందుకు గాను ముస్లీం సోదరులు శేఖర్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో సంకుర్తి సునీల్, కీసరి చందు, గుడిసె అలంకార్, గడుపు రవిందర్, ఆంజనేయులు, వంగలి శ్రీనివాస్, గేకురి లక్ష్మణ్, రుద్రవేణి శేఖర్, దావుద్, లాల్ మహమ్మద్, నూర్ మహమ్మద్, సలీం, ఇమామ్, ఖలీల్, రఫీక్, సలీం పాల్గొన్నారు.

# ధర్మపురిలో ఘనంగా నృసింహుడి రథోత్సవం

## - భక్తులతో నిండిన క్షేత్రం



**ధర్మపురి, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రధాన ఘట్టమైన శ్రీ లక్ష్మి నరసింహస్వామి రథోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం వేళలో దేవాలయంలోని అన్ని ఆలయాల్లో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే హోమం, పూర్ణాహుతి, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం వేళలో దేవాలయం ముందు ఏర్పాటు చేసిన వ్రతాల ముందు బలిహారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం 4 గంటలకు శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఉత్సవ మూర్తులతో పాటు శ్రీ వెంకటేశ్వరస్వామి, శ్రీరామలింగేశ్వర స్వామి ఉత్సవ మూర్తులను దేవాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన పల్లకిలపై ఆశీనులను చేశారు. తదుపరి మంగళ వాయిద్యాలతో స్వామివార్లను ఆలయం నుండి పల్లకిల పైకి తీసుకువచ్చి రథాలపై ఆశీనులను చేశారు. తదుపరి అర్చకులు మరోసారి ముగ్గురు స్వామివార్లను పూజలు నిర్వహించారు. వేలాది మంది భక్తులు స్వామివార్ల దర్శనం కోసం వేచి చూడగా ఆలయ సమీపంలోని వీధులన్ని భక్తులతో నిండిపోయాయి. రథోత్సవం నిర్వహించిన అనంతరం చక్రతీర్థం కార్యక్రమాన్ని నిర్వహించారు. మధ్యాహం నుండి రాత్రి వరకు నిర్వహించిన ఇట్టి కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొనగా



ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా స్థానిక సిఐ రాం నరసింహారెడ్డి, స్థానిక ఎస్సై ఉదయ్‌కుమార్, వివిధ మండలాల ఎస్సైలు, పోలీస్ సిబ్బంది బంధోబస్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్, ఉత్సవ కమిటీ చైర్మన్ జక్కు రవీంధర్, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి టార్గెట్ వంశీకృష్ణ

### - బిఆర్ఎస్, బిజెపిల అజెండా వివేక్ కుటుంబం - ఢిల్లీ జంతర్ మంతర్‌లో మాదిగ శక్తి పోరాటం
### - పెరుగుతున్న నిరసన, ప్రారంభం కానీ ప్రచారం

**గోదావరిఖని, ప్రభాతవార్త:** పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల ప్రచారం ఒకే కుటుంబంపై పడింది. ప్రధానంగా మూడు రాజకీయ పార్టీలలో ముగ్గరికి పార్టీలు టిక్కెట్లు కేటాయించి అభ్యర్థులను కూడా ప్రకటించారు. ఇందులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు జి.వెంకటస్వామి మనువడు గడ్డం వంశీకృష్ణ, భాజాపా గోమాస శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌లను ఆయా పార్టీలు ప్రకటించాయి. ఈ ముగ్గురు కూడా ఎన్నికల ప్రచారంలో బిజిబిజీగా ఉండాల్సి ఉండగా, ఇందులో కాంగ్రెస్ పార్టీ మినహా మిగిలిన రెండు బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు మామూలుగా ప్రచారంలో పోతున్నారు. పెద్దపల్లి పార్లమెంట్‌కు దాదాపు అన్ని రాజకీయ పార్టీలు గోదావరిఖని కేంద్రంగా ప్రచార వ్యవహారాల కార్యక్రమాలు నిర్వహిస్తారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు దాదాపు ఇదే విధంగా ఎన్నికల ప్రచారాలు కొనసాగిస్తున్నారు. అయితే కాంగ్రెస్ పార్టీ మాత్రం ఈ ప్రాంతంలో ఇంకా ఎన్నికల ప్రచారం మొదలు పెట్టనట్లు ఉంది. ఇప్పటి వరకు గోదావరిఖని ప్రాంతానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ రానట్లుంది. ఇంకా ఇక్కడ ఎన్నికల ప్రచారం కూడా ప్రారంభం కాలేదు. ఇక మిగిలిన బిజెపి, బిఆర్ఎస్ పార్టీల అభ్యర్థులు మాత్రం ఎన్నికల ప్రచారం ప్రారంభించడంతోపాటు ప్రధాన ప్రతి పక్ష పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీపై విమర్శన అస్త్రాలు కూడా ఒక రేంజీలోనే వస్తున్నాయి. వీరిద్దరూ అభ్యర్థులు కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను టార్గెట్ చేస్తూ విమర్శలు చేస్తున్నారు. ఇక వీరి విమర్శలకు కూడా స్వర్గీయ కేంద్ర మాజీ మంత్రి జి.వెంకటస్వామి నుంచి ప్రారంభిస్తున్నారు. ఎప్పుడో 1989వ సంవత్సరంలో ఎంపీగా ఎన్నికైన నాటి నుంచి మాట్లాడుతున్నారు. ఎక్కడో హైదరాబాద్ నగరానికి చెందిన వెంకటస్వామి ఆయన కుమారుడు వివేక్ ఇక్కడి నుంచి పోటీ చేయడం ద్వారా ఇక్కడి స్థానికులకు ప్రజాప్రతినిధిగా ఎన్నిక అయ్యే అవకాశం పోతుందని వారు ఎదురు ప్రశ్నలు వేస్తున్నారు. జి.వెంకటస్వామి మొదలు 1989కి ముందు ఇక్కడ చెన్నూరు అసెంబ్లీ నియోజక వర్గం నుంచి పోటీ చేసి రాజకీయ ప్రస్థానం ప్రారంభించాడని, ఆ తర్వాత ఆయన కుమారుడు వినోద్ చెన్నూర్ ఎమ్మెల్యేగా పోటీ చేశారని, అప్పుడే పెద్దపల్లి పార్లమెంట్ నుంచి వివేక్ పోటీ చేశారని, మళ్లీ ఇప్పుడు వెంకటస్వామి కుమారులు బెల్లంపల్లి నుంచి వినోద్, చెన్నూర్ నుంచి వివేక్ ఇద్దరు ఎమ్మెల్యేగా ఉన్నారని, ఇప్పుడు పెద్దపల్లి పార్లమెంట్ కూడా వెంకటస్వామి మనవడు వివేక్ కుమారునికి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఎలా కేటాయిస్తారని కాంగ్రెస్ పార్టీ అధిష్టానంను ప్రశ్నిస్తున్నారు. ఒకే





పార్లమెంట్ నియోక వర్గం నుంచి ఒక్క కుటుంబం నుంచి ముగ్గురు టికెట్లు తీసుకుంటే మరి ఇంకొక్క వ్యక్తి లేదా నాయకులు ఎమ్మెల్యే, ఎంపీ కాకూడదా అని వారు ప్రశ్నిస్తున్నారు. అది కూడా ఒక ఎస్సీ రిజర్వుడు నియోజక వర్గం నుంచి మూడింటికి మూడు వెంకటస్వామి కుటుంబానికే కేటాయిస్తే మరొక నాయకుడు లేదా మరో ఎస్సీ సామాజిక వర్గం వారు ఎవ్వరూ కూడా లబ్ధి పొందకూడదా అని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నాయకులనుప్రశ్నిస్తున్నారు. ఇది ఇలా ఉంటే వంశీకృష్ణకు టికెట్ ఇవ్వడాన్ని మాదిగ శక్తి ఒక ఉద్యమం చేస్తుంది. ఈ ఉద్యమం ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర నిరసన ప్రదర్శనలు, ఆందోళనలు చేస్తూ వంశీ టికెట్‌పై పునర్ ఆలోచన చేయాలని కోరుతున్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలోని 17 సీట్లలో కనీసం 14 సీట్లు కాంగ్రెస్ పార్టీ గెలుపొందాలని ఢిల్లీ పెద్దలు ఇక్కడి నేతలకు టార్గెట్ కూడా ఇచ్చినట్లు ఇక్కడ ప్రచారం జరుగుతుంది. మొత్తం మీద ఈ పార్లమెంట్ నియోజక వర్గం పరిధిలో ప్రధాన రెండు రాజకీయ పార్టీలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీకృష్ణను టార్గెట్ చేసి మాట్లాడుతున్నారని తీవ్రంగా విమర్శిస్తున్నారు.

**కొప్పుల ఈశ్వర్, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి :** వెంకటస్వామి కుటుంబం ఇక్కడ సామ్రాజ్య దోపిడీ చేస్తుంది. వీరు సంపాదించిన లక్షల కోట్ల రూపాయల ఆస్తులు కాపాడుకోవడానికి వీళ్లు అమాయకులైన పెద్దపల్లి ప్రాంతంలోని ఎస్సీ రిజర్వుడు టికెట్లు పొందుతున్నారు. ప్రజల మీద ప్రేమతో కాదని ప్రజలు గమనించాలి. నేను ఒక సింగరేణి కార్మికుడిని. ఒక తెలంగాణ ఉద్యమ కారుడిని. ఇక్కడి కార్మిక, కర్షకులను ఓటు అడిగే హక్కు నాకు ఉంది. ఈ రోజు గడ్డం వంశీకృష్ణ ఏ హక్కుతో కార్మికులను ఓట్లు అడుగుతాడో చెప్పాలి.

**గోమాస శ్రీనివాస్, బిజెపి అభ్యర్థి :** వెంకటస్వామి ఆయన తర్వాత కుటుంబీకులు ఇక్కడ సామాజిక దోపిడీ చేస్తున్నారు. నేను ఒక సింగరేణి కార్మికుని కుటుంబం నుంచి వచ్చిన. నాకు, నా కుటుంబీకులను ఓటు అడితే నైతిక అర్హత నాకుంది. మరి ఒక కార్పొరేట్ సంస్థల యాజమాని గడ్డం వంశీకృష్ణ ఏ అర్హతతో ఓటు అడుగుతాడు. నేను రేపు చచ్చిపోతే ఇక్కడనే నన్ను కననం చేస్తారు. మా తండ్రిని కూడా ఇక్కడే కననం చేశాం. మరి మీరు ఎక్కడ చేస్తారో ప్రజలకు తెలియజేయాలి. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రిజర్వేషన్ ఫలాలు ఒకే కుటుంబం అనుభవించాలని చెప్పలేదు.

# జీతాలు లేవు పనిచేసేది ఎలా




### - తీవ్ర ఇబ్బందుల్లో పారిశుద్ధ్య కార్మికులు

**ఎలిగేడు,ప్రభాతవార్త:** రెక్కాడితే కానీ డొక్కాడని పారిశుద్ధ్యకార్మికులకు రెండు నెలలుగా జీతాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జీతాలు రాక నిత్యవసర సరుకులు లేక తిండి లేక పనులు చేస్తున్నామని పారిశుద్ధ్య కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జీతాల కోసం అధికారులను అడిగితే పండు లేదని అంటున్నారని వాపోతున్నారు. గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు 15 ఆర్థిక సంఘం నిధుల నుండి ఎస్ఎస్సి నుండి జనరల్ ఫండ్ నుండి జీతాలు చెల్లించే వెసలు బాటు ఉన్నా ప్రభుత్వాలు నిధులు విడుదల చేయకపోవడం గత పాలకులు అభివృద్ధి పనుల పేరుతో గ్రామపంచాయతీలో నిధులను ఖాళీ చేయడంతో పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు లేక వారి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు చెల్లించాలని వారు కోరుతున్నారు. ఈ విషయమై ఎంపీఓ అనిల్‌రెడ్డిని వివరణ కోరగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి గ్రాంట్లు తగ్గడం జనరల్ ఫండ్ నుండి కొట్టిన చెక్కులు సకాలంలో ట్రెజర్ నుండి డ్రా కాకపోవడం వల్ల జీతాలు సకాలంలో ఇవ్వలేకపోతున్నామన్నారు.

# సొంతగూటికి మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి

### బీజేపీ పార్టీలో నుండి కాంగ్రెస్‌లోకి
### నియోజకవర్గంలో మారుతున్న రాజకీయ సమీకరణాలు

**మానకొండూర్, ప్రభాతవార్త :** మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ బీజేపీ పార్టీకి రాజీనామచేసి సొంతగూటి కాంగ్రెస్ పార్టీలో శుక్రవారం చేరారు. హైదరాబాద్‌లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మతి దీపదాస్‌మున్షి సమక్షంలో మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ బీజేపీ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల్లో మానకొండూర్ బిఆర్ఎస్ టికెట్ ఆశించినప్పటికీ పార్టీ టికెట్ ఇవ్వకపోవడంతో ఆరెపల్లి మోహన్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామచేసి బీజేపీ పార్టీలో చేరారు. మానకొండూర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆరెపల్లి మోహన్ పోటీలో నిలబడగా ఓటమి చెందారు. దీంతో పార్లమెంట్ టికెట్ ఆరెపల్లి మోహన్ ఆశించినప్పటికీ బీజేపీ పార్టీలో ప్రాధాన్యత ఇవ్వకపోవడంతో బీజేపీ పార్టీకి ఆరెపల్లి మోహన్ రాజీనామా చేస్తూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి రాజీనామ లేఖను అందజేశారు. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్, తెలంగాణ కో ఇంచార్జీ రోహిత్‌చౌదరి, ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జి మతి దీపదాస్‌మున్షి సమక్షంలో ఆరెపల్లి మోహన్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీజేపీ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలోకి విచ్చిన ఆరెపల్లి మోహన్‌కు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ నేతలు స్వాగతం పలికారు. కాంగ్రెస్ పార్టీ సొంతగూటికి ఆరెపల్లి మోహన్ చేరారని పలువు రు చర్చించుకుంటున్నారు.



# డ్రైనేజీలను శుభ్రం చేయండి సారూ..

### - ప్రత్యేక అధికారుల పాలనలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తం
### - గ్రామాల్లో కానరాని పరిశుభ్రత - అనారోగ్యాల పాలవుతున్న ప్రజలు

**రామగిరి-ప్రభాతవార్త :** మండలంలోని పలు గ్రామాల్లో మురుగు కాల్వలు నిండుకున్నాయి. దాంతో మురుగు నీరు ఎక్కడికక్కడ నిలిచిపోతోంది. నాగేపల్లి గ్రామంలోని ఎనిమిదవ. తొమ్మిదవ వార్డుల్లో నెలల తరబడి చెత్త చెదారంతో డ్రైనేజీలు మట్టితో కూరుకుపోయాయి. మురుగు నీరు నిల్వ ఉండడంతో దోమల బెడద ఎక్కువైందని స్థానికులు వాపోతున్నారు. దీంతో పిల్లలకు, వృద్దులకు విషజ్వరాలు వస్తున్నాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే పంచాయతీలకు పాలకవర్గాలు లేకపోవడంతో జవాబుదారీతనం కొరవడుతోంది. ప్రస్తుతం పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన నడుస్తుంది. కానీ ప్రత్యేక అధికారులు మాత్రం గ్రామాలకు చుట్టపు చూపు లేక్క వస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ కరువవడంతో పంచాయతీ కార్యదర్శులపై పనిభారం పెరిగింది. ఉన్నత అధికారులు చేప్పే పనులతోనే సతమతమవుతున్న కార్యదర్శులకు గ్రామంలోని పనులు తలనొప్పిగా మారాయి. సర్పంచులు ఉన్నప్పుడు గ్రామంలోని పనులన్ని సర్పంచులు చక్కబెట్టడంతో కార్యదర్శుల




విధుల నిర్వాహణ ప్రశాంతంగా సాగేది. సర్పంచుల పదవికాలం ముగియడంతో ప్రత్యేక అధికారులు ఏదో మొక్కుబడిగా గ్రామాలకు వస్తుండడంతో గ్రామంలోని పనులన్ని కార్యదర్శులపైనే పడడంతో పనిభారం పెరిగి తీవ్ర ఆందోళనకు గరవుతున్నారు. నెలల తరబడి పారిశుద్ధ్యం పనులు చేపట్టకపోవడంతో గ్రామాల్లో ఎక్కడ వేసిన పారిశుద్ధ్యం అక్కడే పడకేసింది. ఇప్పటికైన గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు స్పందించి డ్రైనేజీలను శుభ్రం చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

# సూక్ష్మ విరాళ ప్రచారాన్ని ప్రారంభించిన బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ ప్రవీణ్



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** కరీంనగర్ బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ ధూబాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్టిన బీజేపీ సూక్ష్మ విరాళ ప్రచారాన్ని బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు ప్రారంభించారు. సూక్ష్మ విరాళా ప్రచార కార్యక్రమాన్ని ఉద్దేశించి బోయిన్పల్లి ప్రవీణ్‌రావు ఈ సందర్భంగా మాట్లాడారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయ్ జయంతి సందర్భంగా పార్టీ జాతీయ నాయకత్వం ప్రత్యేక సూక్ష్మ విరాళం ప్రచారం ప్రారంభించిందన్నారు. సూక్ష్మ విరాళం బీజేపీని మరింత బలోపేతం చేయడానికి దోహదపడుతుందన్నారు. పార్టీ సభ్యులు, కార్యకర్తలు, నాయకులు, సానుభూతిపరులు, దాతలు రూ.5, రూ.50, రూ.100, రూ.500, రూ.1000లను సహాకార ఎంపికల నుండి ఎంచుకోవచ్చన్నారు. ప్రపంచంలోనే అత్యధిక కార్యకర్తలు కలిగిన ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని, ఈ సూక్ష్మ విరాళాల ప్రచారం ద్వారా కార్యకర్తలు మిలియన్ల మంది వ్యక్తితో కనెక్ట్ అవుతారన్నారు. నమో యాప్‌లోని డొనేషన్ మాడ్యూల్ ద్వారా విరాళాలను సేకరించడం జరుగుతుందన్నారు. ప్రజలందరూ ఇందులో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ప్రఫుల్, పురం హరి, కులగాని శ్రీనివాస్, హరి ప్రసాద్, నరేందర్, రవీందర్, గుంజేటి శివకుమార్, తోట అనిల్, సుధాకర్, చింతల శ్రీనివాస్ రెడ్డి, చిట్టిబాబు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు ప్రతి రోజు కూలీ రూ.600 ఇవ్వాలి

**- వ్యకాస రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్**

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలకు కొలతల నిబంధనలు లేకుండా ప్రతిరోజు కూలీ రూ.600 ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ డిమాండ్ చేశారు. క్షేత్రస్థాయిలో పని చేస్తున్న ఉపాధిహామీ కూలీలకు నరేంద్ర మోడీ ప్రభుత్వం అనేక కొత్త నిబంధనలు తెచ్చి ఆరిని శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి కూలీలపై ప్రేమ ఉంటే తక్షణమే పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలీ రేటును రూ.600లకు పెంచాలని, వారికి పని గ్యారంటీ చట్టం తేవాలని సృజన్ కుమార్ డిమాండ్ చేశారు.

## ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** మే నెలలో జరగనున్న భారత పార్లమెంటు సాధారణ ఎన్నికల్లో భాగంగా కరీంనగర్ సీ.పీ.అభిషేక్ మొహంతి ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కరీముల్ల ఖాన్, పర్స రమేష్, ఆర్ఎస్ఐ స్వామి, ఆర్ఎస్ఐ సాగర్, సిబ్బందితో కరీంనగర్ పట్టణంలో శుక్రవారం స్పెషల్‌డ్రైవ్ నిర్వహించారు. రియలైజేషన్ ఫైన్స్, నెంబర్ ప్లేట్ టాంపరింగ్ వాహనాలపై వెహికిల్ చెకింగ్ చేసినట్లు వెల్లడించారు. అందులో భాగంగా నెంబర్ ప్లేట్ టాంపరింగ్, సౌండ్ పొల్యూషన్, వెహికిల్స్‌పై ఉన్న ఈ చల్లన్స్‌ను సుమారు 54 వెహికల్స్‌ను ఆన్‌లైన్ ద్వారా జరిమానా కట్టివ్వడం జరిగిందన్నారు. నెంబర్ ప్లేట్ టాంపరింగ్, సౌండ్ పొల్యూషన్ చేస్తే కఠిన చర్యలు తప్పవని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కరీముల్ల ఖాన్ హెచ్చరించారు. వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపకూడదని, సైలెన్సర్‌లు మార్చి ధ్వని కాలుష్యానికి కారకులు కావద్దన్నారు. రాంగ్ రూటులో వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దని, తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని కోరారు.

## సమస్త మానవళి కోసం ప్రాణాలర్పించిన ఏసుక్రీస్తు

**- క్రైస్తవులు ప్రత్యేక ప్రార్ధనలు**



**జమ్మికుంట, ప్రభాత వార్త:** సమస్త మానవాళి పాపాల కోసం శిలువపై ప్రాణాలను అర్పించిన ఏసుక్రీస్తు మరణించిన దినాన్ని గుడ్ ఫ్రైడే గా శుభ శుక్రవారంగా క్రైస్తవ సోదర సోదరీమణులు ప్రార్ధన మందిరాల్లో ఉపవాసం ఉండి దేవునికి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. శుక్రవారం జమ్మికుంట పట్టణంలోని మారుతి నగర్ లో గెత్సామనే ప్రార్ధన మందిరంలో కరుణాపురం పాస్టర్ జోజి ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఏసుక్రీస్తు శిలువ పై పలికిన ఏడు మాటల గురించి పాస్టర్ జోజి బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్త మానవళి పాపముల కొరకు ఏసుక్రీస్తు తనకు తాను ప్రాణాలను పణంగా పెట్టిన రోజున శుభ శుక్రవారంగా పేర్కొంటారని పాస్టర్ అన్నారు. క్రైస్తవ సోదరీ సోదరీమణులు ఉదయకాలం నుండి సాయంత్రం వరకు ప్రార్ధన మందిరంలో కీర్తనలు పాడుతూ భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు ఇల్లందుల భద్రయ్య, వరికొప్పుల కొండయ్య, రామనాథం, సారయ్య, సతీష్, రమేష్, కుమార్ లతో పాటు క్రైస్తవ సోదర, సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పెద్దపల్లి పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీకి అనుకూల పవనాలు

**- పార్లమెంటు సెగ్మెంట్‌లో ఏడు గురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు**

**- వంశీకి కలసి రానున్న కుటుంబ నేపథ్యం**



**మంథని - ప్రభాతవార్త:** పార్లమెంటు ఎన్నికల సమరం ప్రారంభం కావటంతో ప్రధాన రాజకీయ పార్టీలు పెద్దపల్లి పార్లమెంటు స్థానానికి వారి అభ్యర్థులను ఖరారు చేసింది. ఎన్నికల ప్రచారంలో బాగంగా మూడు ప్రధాన పార్టీలు కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ అభ్యర్థులు గడ్డం వంశీకృష్ణ, గోమాస శ్రీనివాస్, కొప్పుల ఈశ్వర్ ఎవరికి వారే ప్రచారంలో నిమగ్నమైపోయారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంటు పరిధిలోని మంథని, చెన్నూరు, మంచిర్యాల, బెల్లంపల్లి, పెద్దపల్లి, రామగుండం, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్లలో కాంగ్రెస్ అభ్యర్థులు అత్యధిక మెజార్టీతో విజయం సాధచటంతో పాటు కొని న సెగ్మెంట్లలో బిఆర్ఎస్ పార్టీ మూడోస్థానంలో ఉండటం విశేషం. ప్రస్తుత రాజకీయ నేపథ్యంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండటంతో పాటు పెద్దపల్లి పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉంది. అసెంబ్లీ ఎన్నికల అనంతరం పార్లమెంటు పరిధిలోని ఏడు సెగ్మెంట్లలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన అనేకమంది ప్రజాప్రతినిధులు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారు. అదేవిధంగా రామగుండం కార్పొరేషన్, మంథని, సుల్తానాబాద్ తదితర మున్సిపాలిటీలో బిఆర్ఎస్ ఖాతాలోనుండి ఖాతాలోకి చేరాయి. దీనితో బిఆర్ఎస్ పార్టీకి క్షేత్రస్థాయిలో ప్రజాప్రతినిధులు లేకుండా పోయారు. ఇదే క్రమంలో కాంగ్రెస్ పార్టీకి క్షేత్ర స్థాయిలో క్యాడర్ పెరగటంతో పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. అదేవిధంగా పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో ఉన్న మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు రాష్ట్రంలో కీలక మంత్రి వర్గంలో ఉండటంతో పార్లమెంటు పరిధిలో కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో ఉన్న గడ్డం వంశీకృష్ణకు కలిసి వచ్చే అవకాశంగా భావించవచ్చు. అదేవిధంగా గడ్డం వంశీకృష్ణ తండ్రి గడ్డం వివేక్ ఇదే పార్లమెంటు పరిధిలోని చెన్నూర్ ఎమ్మెల్యేగా ఉండటంతో పాటు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వంశీకృష్ణకు పెద్దనాన్న కావటం మరింత కలిసి వచ్చే అంశంగా భావించ వచ్చు. మూడు ప్రధాన పార్టీల అభ్యర్థుల్లో చిన్న వయస్కుడిగా ఉన్న గడ్డం వంశీకృష్ణ, విదేశాల్లో చదువు కోవటంతోపాటు గొప్ప వ్యాపారవేత్తగా గుర్తింపు ఉంది. అంతకు మించి వంశీ తాత దివంగత కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి ఈ నియోజకవర్గం ప్రజలకు పరిచయం చేయనక్కరలేని పేరు. వెంటస్వామి ద్వార పెద్దపల్లి పార్లమెంటు పరిధిలోని ప్రతి గ్రామంలో ఏదో ఒక అభివృద్ధి పని జరిగింది. అదేవిధంగా అనేక మందికి ఉపాదితో పాటు ఇండ్లను నిర్మించిన వ్యక్తిగా వెంకటస్వామికి పేరుంది. తాత వెంకటస్వామి, తండ్రి వివేక్ వెంకటస్వామి చేసిన అభివృద్ధి పనులు అదేవిధంగా పార్లమెంటు పరిధిలోని 7అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉండటం వీరిలో మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు రాష్ట్రంలో కీలక మంత్రిత్వశాఖను నిర్వహించటంతో పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడటం కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు కలిసి వచ్చే అవకాశం ఉంది. వీటితో పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వందరోజుల్లో అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలు వీటిలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ.12లక్షల వరకు ఆరోగ్యశ్రీ పెంపు, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500 గ్యాస్ సిలెండర్ లాంటి సంక్షేమ పథకాలు అమలు జరుగున్న నేపథ్యంలో పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అనుకూల పవనాలు వీచే అవకాశాలు ఉన్నాయి.

# కరీంనగర్ వార్త

## ప్రాణాంతకంగా మారుతున్న కోనో కార్పస్ చెట్లు

**- ఆక్సిజన్‌కు బదులు విష వాయువులు వెదజల్లుతున్న వైనం**

**- ప్రధాన కూడళ్లలో ఏపుగా పెరిగిన చెట్లు - చెట్లను తొలగించాలని ప్రజల డిమాండ్**



**మంథని - ప్రభాతవార్త :** పచ్చదనం పేరుతో గత ప్రభుత్వం విచ్చలవిడిగా ప్రధాన కూడళ్లలో వాకర్స్ తిరిగే ప్రాంతాల్లో, రోడ్డు డివైడర్ల మధ్య పెంచిన కోనో కార్పస్ చెట్లు నేడు ప్రజలకు ప్రాణాంతకంగా మారుతున్నాయి. చెట్లనుండి వచ్చే ప్రాణవాయువును పీల్చుకుని ప్రజలు ఆరోగ్యంగా జీవించాలని చూస్తారు, కాని కోనోకార్పస్ చెట్లనుండి వచ్చే గాలి పీల్చుకున్న వారికి ఊపిరి తిత్తులకు సంబంధించిన వ్యాధులు రావటంతో పాటు ఆస్తమా రోగులకు ఇది ప్రాణాంతకంగా మారింది. ఈ మొక్కల పుప్పొలనుండి వెలువడే గాలిలో అనేక రుగ్మతలు ఏర్పడే అవకాశం ఉంది. తక్కువ సమయంలో ఎక్కువ ఎత్తులో పెరిగే ఈ మొక్కను విదేశాలనుండి గత ప్రభుత్వం దిగుమతి చేసుకుని రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ పడితే అక్కడ ఈ మొక్కలను నాటారు. ఇవినేడు పెద్దపెద్ద వృక్షాలుగా మారాయి. ఈ చెట్లనుండి వెలువడే గాలిని పీల్చిన వారికి శ్వాసకోశ వ్యాధులు వస్తుండటంతో విదేశాల్లో ఈ చెట్లను నిషేదించారు. ఈ చెట్ల వేర్లు 80 మీటర్ల లోతుకు వెళ్లటంతో భూగర్భ నీటిని పీల్చివేస్తాయి. తొలుత ప్రభుత్వం ఈ కోనో కార్పస్ చెట్లను పెంచటంలో ప్రత్యేక శ్రద్ద తీసుకున్నారు. తరువాత ఈ చెట్ల గాలీతో ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పడనుండటంతో కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల్లోని నర్సరీలలో కోనో కార్పస్ మొక్కలను పెంచవద్దని ఆదేశాలు జారీ చేసింది. కాని కొన్ని చోట్ల ఇంకా నర్సరీల్లో ఈ కోనో కార్పస్ మొక్కలను పెంచుతున్నారు. ఈ కోనో కార్పస్ మొక్కలు శ్వాసకోస వ్యాదులకు కారణం అవటమేకాకుండా ఎలర్జీ వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇక్కడ తెల్లవారిజామున అనేకమంది వాకింగ్ చేయటానికి వస్తారు. ఇక్కడే ఓపెన్ జిమ్ ఉండటంతో తెల్లవారుజామున ప్రశాంతంగా ఆక్సిజన్‌ను పీల్చాల్సిన ప్రజలు విషవాయువు లాంటి కోనోకార్పస్ మొక్కల గాలిని పీల్చాల్సి వస్తుంది. కరీంనగర్, గోదావరిఖని, సిద్దిపేట,మంచిర్యాల తదితర పట్టణాల్లో కోనో కార్పస్ చెట్లను ఆయామున్సిపల్ అధికారులు తొలగించి వాటి స్థానంలో మంచి గాలినీడను ఇచ్చే చెట్లను పెంచుతున్నారు. అదేవిధంగా మంథని ముని ్సపల్‌లో కోనో కార ్పస్ చెట్లను తొలగించి మంచి గాలిని వీచే చెట్లను పెంచాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

### కోనో కార్పస్ మొక్కల స్థానంలో నీడనిచ్చి ఉపయోగపడే మొక్కలను పెంచుతాం

**- మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రు రమ సురేష్‌రెడ్డి**



మంథని మున్సిపల్ పరిధిలో విచ్చలవిడిగా పెంచిన కోనోకార్పస్ మొక్కలు నేడు వృక్షాలుగా మారాయని వీటిద్వార వచ్చే గాలిని పీల్చిన ప్రజల ఆరోగ్యాలు పాడవుతున్నాయని ప్రభుత్వం గుర్దించిందని వీటిస్థానంలో ప్రజలకు ఉపయోగ పడే చెట్లను పెంచేవిధంగా చర్యలు తీసుకుంటామని మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రు రమసురేష్‌రెడ్డి తెలిపారు. మంథని బొక్కలవాగు కట్టపైన ఇతర ప్రాంతాల్లో విరివిగా పెరిగిన కోనోకార్పస్ మొక్కలను మంత్రి శ్రీధర్‌బాబు, సింగరేణి సంస్థ సహాకారంతో తొలగించి పర్యావర్ణానికి ఉపయోగపడే మొక్కలు అవసరమైన చోట్ల పూల చెట్లను పెంచుతామని ఆమె అన్నారు.

### పర్యావర్ణానికి కీడు చేసే చెట్లను తొలగించాలి: మాజీ ఉపసర్పంచ్ ఇనుముల సతీష్



పర్యావర్ణానికి కీడు కలించటంతో పాటు ప్రాణాంతక వాయువును వెదజల్లుతున్న కోనో కార్పస్ మొక్కలను మంథని మున్సిపల్ పరిధిలో నుండి తొలగించి వాటి స్థానంలో పర్యావర్ణానికి ఉపయోగపడే చెట్లను పెంచే విధంగా మున్సిపల్ నూతన పాలకవర్గం చర్యలు తీసుకోవాలని మంథని మాజీ ఉపసర్పంచ్ ఇనుముల సతీష్ అన్నారు. కోనో కార ్పస్ చెట్లనుండి వచ్చే గాలినీ పీల్చటంతో ఊపిరితిత్తుల వ్యాధులతోపాటు శ్వాసకోస వ్యాదులతో పాటు ఆస్తామా వ్యాధి గ్రస్తులు మరింత ఇబ్బందులు పడే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. పట్టణంలో విచ్చలవిడిగా పెంచిన కోనోకార్పస్ మొక్కల స్థానంలో ప్రజలకు ఉపయోగపడే చెట్లను పెంచే విధంగా మున్సిపల్ చైర్‌పర్సన్ చర్యలుతీసుకోవాలని అవసరమైతే సింగరేణి సంస్థ సహాకారం తీసుకోవాలని ఆయన అన్నారు.

# సింగిల్ విండో ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

మల్యాల, ప్రభాత వార్త:
మల్యాల మండలంలోని సర్వాపూర్ గ్రామంలో శుక్రవారం మల్యాల సింగిల్ విండో ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అడాప్షన్ ఆఫీసర్ అశోక్, విండో కార్యదర్శి గోవర్ధన్, స్థానిక నాయకులు మిరియాల ఆనంద రెడ్డి, బేతెల్లి ఇంద్రసేనా రెడ్డి, సిబ్బంది సురేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



మెటుపల్లి, మార్చి29, ప్రభాతవార్త:-
మెటుపల్లి విశాల సహకార సంఘం ఆధ్వర్యంలో యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం మెటుపల్లి మార్కెట్ యార్డులో అడిషనల్ కలెక్టర్ పి.రాంబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం వరి యాసంగి పంట కొనుగోలు ధర ఏ గ్రేడ్ రూ.2203,సాధారణ రకం 2183 రూపాయలకు మద్దతు ధర ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందన్నారు. రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్ముకుండా ధాన్యం కొనుగోలు సెంటర్‌లో అమ్ముకాలు జరిపి సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎం అతిరం డిసిఓ సత్యనారాయణ,ఎంపీ కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, సీనియర్ ఇన్స్పెక్టర్ నిజాముద్దీన్, సెక్రటరీ తాళ్ల పెల్లి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం పట్టివేత

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండలం వంగపల్లి గ్రామంలో కిరాణం షాప్ తనిఖీ చేయగా అక్రమ మద్యం పట్టుకున్న కమలాపూర్ పోలీసులు. శుక్రవారం నమ్మదగిన సమాచారం మేరకు ఎస్ఐ వీరభద్రరావు, సిబ్బందితో కలిసి వంగపల్లి గ్రామంలోని పంజాల వెంకన్న తండ్రి శంకరయ్య షాపును తనిఖీ చేయగా 4870 రూపాయల విలువ గల మద్యం లభించింది. కాగా పోలీసులు పంజాల వెంకన్నను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. కమలాపూర్ మండల ప్రజలు ఎవరు కూడా అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహించకూడదని, ఒకవేళ అలాంటి చర్యకు పాల్పడితే చట్టపరంగా చర్య తీసుకోబడునని ఎస్ఐ వీరభద్ర రావు సూచించారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :
రోడ్డు ప్రమాద మరణాలు సంభవించకుండా అవసరమైన చోట హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని పటిష్టమైన రవాణా భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాలు నివారించి విలువైన ప్రాణాలు కాపాడేందుకు గొల్లపల్లి మండలంలో తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రదేశాలను గుర్తించి రోడ్డు ప్రమాదాల నివారణకు చిల్వాకోడూర్,శ్రీరాములపల్లి గ్రామ శివారులో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినట్లు ఎస్సై చిర్ర సతీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ప్రకాష్,కానిస్టేబుల్ వేణు,సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవం



హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 29 ప్రభాతవార్త
తెలుగుదేశం పార్టీ 42 ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం హుజూర్‌నగర్ పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలువేసి పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం బిసి సెల్ జిల్లా అధ్యక్షులు బెల్లంకొండ రామజోగి, తెలంగాణ తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్‌కె.అలీలు మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి పోరాడిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో గార్లపాటి శ్రీనివాస్, ఎలుక వెంకటేశ్వర్లు, అంజి, సత్యనారాయణచౌదరి, అయిల వెంకన్న, సురేష్, వెంకట్రామ్‌నాయక్, సతీష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీవిశ్వక్సేన ఆరాధనతో వైభవంగా శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవములు ప్రారంభం



మేళ్లచెరువు మార్చి 29 ప్రభాతవార్త
స్థానిక శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం శ్రీవిశ్వక్సేన ఆరాధనతో 26వకళ్యాణ బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా ఆరంభమయ్యాయి. గోపూజ, నవకళశ స్నపనము, పుణ్యాహవచనము, రక్షా బంధనము, అంకురారోపణము, ధ్వజాదివాసము, అఖిషేకములు, నిత్య పూర్ణాహుతి, సహస్రనామ అర్చనలు, పారాయణములు, హారతులు, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు, పల్లకీసేవలు కన్నులపండువగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో రామానుజదాసులు డాక్టర్ జూపల్లి రామేశ్వరరావు శ్రీకుమారి, మునగాల రామమోహన్‌రావు అరుణ, ఎరబెల్లి మురళీధర్‌రావు పటేల్, సుధాకర్‌రావు విజయలక్ష్మి, శ్రీనివాసరావు, డాక్టర్ నాగేశ్వరరావు, జగన్నాధరావు, ముదుంబై శ్రీమన్నారాయణచార్యులు, నర్సింహాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, పరిశ్రమలోని అన్ని విభాగాల అధికారులు, శ్రీశ్రీశ్రీ చిన జీయర్‌స్వామివారి శిష్యబృందం, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

హుజూరాబాద్ వార్త

## జమ్మికుంటలో వాహనాల తనిఖీలు

జమ్మికుంట, ప్రభాత వార్త:



రాబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జమ్మికుంట సిఐ వరగంటి రవి ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం జమ్మికుంట పట్టణంలో విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంట రోడ్డు రూరల్ సిఐ ఆఫీస్ చౌరస్తాలో జమ్మికుంట సిఐ వరగంటి రవి ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో వాహన తనిఖీలు, మైనర్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, అనుమానస్పద బండ్లను, మైనర్ పిల్లలను ఆపి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి సాధించినట్లు తెలిపారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదని అన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపిన, త్రిబుల్ రైడింగ్ చేస్తూ పట్టుబడిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బలగాలతో పాటు స్థానిక పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## పేకాట రాయుళ్ళ పట్టివేత

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామానికి చెందిన ఎల్మాటి ఆదిరెడ్డి ఇంట్లో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు శుక్రవారం ఎస్ఐ తోట తిరుపతి తన సిబ్బందితో పేకాట కేంద్రంపై దాడి చేసి ఆదిరెడ్డితో పాటు కామిడి ప్రభాకర్ రెడ్డి, రేకుల చంద్ర రెడ్డి, మాద నర్సింహా రెడ్డి, గాలి రాజిరెడ్డి, సింగరేణి లక్ష్మయ్య, బండ రవీందర్ రెడ్డి, మాద సంపత్ రెడ్డిలను అదుపులోకి తీసుకుని, వారి నుండి 11వేల 900 నగదును స్వాధీనం చేసుకున్నట్లు, పోలీసుల సమక్షంలో పంచనామా నిర్వహించి వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించి, వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత.. కేసు నమోదు

వీణవంక, ప్రభాత వార్త:
వీణవంక మండలం మామిడాలపల్లి మానేరు వాగు నుండి అదే గ్రామానికి చెందిన పురంశెట్టి రవీందర్, చల్లూర్ గ్రామానికి చెందిన బొంగోని తిరుపతిలు అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా, అదే మార్గంలో గస్తీ నిర్వహించిన పోలీసులు ఆ ట్రాక్టర్లను గమనించి, వాటిని పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించి, డ్రైవర్, యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తిరుపతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ అక్రమంగా ఇసుక తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఇసుక అవసరం ఉన్నవారు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకుని ఇసుకను తరలించాలని ఎస్సై తిరుపతి తెలిపారు.

## మల్యాల బిఆర్ఎస్వీ అధ్యక్షునిగా చందు

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలం బిఆర్ఎస్వీ అధ్యక్షునిగా చందు ను నియమించారు. ఈ మేరకు చందును నియమిస్తూ చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ నియామక పత్రాన్ని అందజేశారు. తన నియామకానికి కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే రవి శంకర్ కు కృతజ్ఞతలు తెలుపుతూ ఆయన ఆదేశాల మేరకు పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని చందు పేర్కొన్నారు.

# ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలి

**- సిరిసిల్ల రూరల్ సిఐ సదన్ కుమార్**

ముస్తాబాద్, ప్రభాతవార్త.

పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని సిరిసిల్ల రూరల్ సిఐ సదన్ కుమార్ కోరారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అన్ని రాజకీయ పార్టీలకు చెందిన ముస్తాబాద్ మండల నాయకులతో ముస్తాబాద్ పట్టణ కేంద్రంలోని మాతృశ్రీ పంక్షన్ హాల్లో శుక్రవారం ముస్తాబాద్ ఎస్ఐ కే.శేఖర్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిరిసిల్ల రూరల్ సిఐ సదన్ కుమార్ హాజరై మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదల నేపథ్యంలో వెంటనే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వస్తుందని, తప్పకుండా ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు.

ఎన్నికల నియమ, నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేయడం జరుగుతుందని, అందుకు మండలంలోని విరాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని కోరారు. ఎన్నికల నియమ, నిబంధనలు దిక్కరించిన కేసుల్లో ఇరుకోవద్దని ఆయన పార్టీల నాయకులకు సూచించారు. అంతేగాకుండా ప్రచార సమయంలో ఎన్నికల నియమ, నిబంధనలను తప్పకుండా పాటించాలని సూచించారు. సోషల్ మీడియాలో పోస్టులపై నిత్యం నిఘా ఉంటుందని, సామాజిక మాధ్యమాల్లో ఒక వ్యక్తి గానీ, ఒక రాజకీయ పార్టీని గానీ కించపరిచే విధంగా పోస్టులు పెట్టడం లాంటివి చేస్తే చర్యలు తప్పవని సూచించారు. పార్లమెంట్ ఎన్నికలు ఫ్రీ, ఫేయిర్ అండ్ పీస్ ఫుల్గా జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

# ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

- చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన క్రైస్తవులు

ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త.

ఎల్లారెడ్డిపేట మండలంలోని అన్ని గ్రామాలలో క్రైస్తవులు గుడ్ ఫ్రైడే వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. క్రీస్తు యేసు ప్రేమ స్వరూపి అని, సర్వ పాపాల విముక్తి కోసం ఆయన శిలువలో మరణించాడని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా ఏసు క్రీస్తు సిలువ సన్నివేశాలను ప్రదర్శిస్తూ క్రైస్తవులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా యేసు క్రీస్తు శిలువలో పలికిన ఏడు మాటలు జ్ఞాపకం చేసుకుంటూ ప్రార్థనా మందిరాలలో పాస్టర్లు వాటి అర్థాలను ప్రజలకు వివరించారు. అదేవిధంగా పట్టణంలోని పలు ప్రార్థన మందిరాలలో పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేసి వాక్యోపదేశం చేశారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా వెంకటాపురంలో పాస్టర్ రాజేష్, అల్మాస్పూర్లో పాస్టర్ కూలేరి కిషోర్ కుమార్, ఎల్లారెడ్డిపేటలో ఫాస్టర్ అబ్రహం, మధుబాబు, పాస్టర్ రత్నాకర్, పాస్టర్ ప్రేమ్కుమార్, పాస్టర్ క్రీస్తు దాసు, కొర్రి ఇస్సాక్, అనిల్, పరంజ్యోతి, ఆశీర్వాదం ఆయా ప్రార్థన మందిరాలల్లో పాస్టర్లు బోధనలు చేశారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# నేరాల నియంత్రణకు సిసి కెమరాలు దోహదం

- సిరిసిల్ల రూరల్ సిఐ సదన్ కుమార్

ముస్తాబాద్, ప్రభాతవార్త



నేరాల నియంత్రణకు సిసి కెమరాలు దోహదపడుతాయని సిరిసిల్ల రూరల్ సిఐ సదన్ కుమార్ అన్నారు. ముస్తాబాద్ మండలంలోని సేవాలాల్ తండాలో ఏర్పాటు చేసిన 3 సిసి కెమరాలను శుక్రవారం సిరిసిల్ల రూరల్ సిఐ సదన్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిసి కెమరాల ఏర్పాటు వల్ల ఏదైనా నేరం జరిగినప్పుడు నేరస్తులను సులువుగా గుర్తించ వచ్చని, తద్వారా నేరాలను నియంత్రించవచ్చని అన్నారు. ఒక్క సిసి కెమరా వంద మంది పోలీసులతో సమానమని అన్నారు. గ్రామాల్లోని ప్రధాన కూడళ్ళ, వీలైతే ఇంటి పరిసరాల్లో కూడా సిసి కెమరాలను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ప్రధాన కూడళ్ళ, వీధుల్లో సిసి కెమరాలను ఏర్పాటు చేసుకునేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఇందుకు వ్యాపారులు, ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. నేరాల నియంత్రణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని, అది ప్రజల బాధ్యతని గుర్తు చేశారు. కార్యక్రమంలో ముస్తాబాద్ ఎస్ఐ కే.శేఖర్ రెడ్డి ఉన్నారు.

## తూచా తప్పకుండా ఎన్నికల నిబంధనలు పాటించాలి

- ఎల్లారెడ్డిపేట సిఐ శ్రీనివాస్

ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త.



పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదల నేపథ్యంలో వెంటనే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వస్తుందని, తూచా తప్పకుండా ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ సూచించారు. ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ ఆవరణలో పార్లమెంట్ ఎన్నికల నియమ, నిబంధనలపై శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో సిఐ శ్రీనివాస్ మాట్లాడారు. ఫిర్యాదుల కోసం జిల్లా ఎస్పీ, డీఎస్పీ, సిఐలను సెల్ ద్వారా గానీ స్వయంగా గానీ కలిసి ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం సాధారణ పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో వెంటనే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వస్తుందని, దీనిని కట్టుదిట్టంగా అమలు చేయలని, అందుకు ఎల్లారెడ్డిపేట మండలంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని కోరారు. ఎన్నికల నియమ, నిబంధనలు దిక్కరించిన కేసుల్లో ఇరుకోవద్దని ఆయన పార్టీల నాయకులకు సూచించారు. సమావేశంలో ఎఎస్ఐ కిషన్ రావు, హెడ్ కానిస్టేబుల్ రవీందర్ రెడ్డి, శంకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ గౌస్ బాయి, పందిళ్ల లింగం గౌడ్, గుండాడి రామ్ రెడ్డి, బండారి బాల్ రెడ్డి, గంట బుచ్చా గౌడ్, బీపేట రాజ్కుమార్, బిఆర్ఎస్ పార్టీ నుంచి మండల అధ్యక్షులు వరుస కృష్ణ హరి, నాయకులు అజ్మీరా తిరుపతి నాయక్, ఎనగందుల నర్సింలు, మురళీ, మోహన్ గౌడ్, బిజెపి పా పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం రీజియన్ మహాసభను విజయవంతం చేయండి

- తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం ప్ర.కా మిట్టపల్లి కుమారస్వామి

యైటింక్లయిన్కాలనీ, ప్రభాతవార్త.



రామగుండం రీజియన్ మహాసభను విజయవంతం చేయాలని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి కుమారస్వామి, ఆర్జీ 2 కార్యదర్శి వేగోళం కనకయ్య పేర్కొన్నారు. శుక్రవారం యైటింక్లయిన్కాలనీలోని ప్రెస్భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. నిధులు, నియామకాలతో ఏర్పడిన తెలంగాణకు గత రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి ప్రాంతానికి చేసింది ఏమీ లేదని ఆరోపించారు. ఉమ్మడి రాష్ట్రంలో 63వేల మంది కార్మికులు ఉంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కెసిఆర్ ప్రభుత్వం 39వేల మందికి కార్మికులను కుదించడం జరిగిందని తెలిపారు. సింగరేణిలో రాజకీయ జోక్యం ఎక్కువ కావడంతో ప్రతి విషయాన్ని నాయకులను ఆశ్రయించాల్సి వస్తుందని, ఈ ఆనవాయితీ సింగరేణికి పెను ప్రమాదంగా మారే అవకాశం ఉందని తెలిపారు. కార్మికులకు సంబంధించిన ఎలాంటి సమస్యలైనా కార్మిక సంఘాలతోటే పరిష్కారమవుతాయని, గతంలో అనేక పోరాటాల వల్లనే హక్కులు సాధించుకోవడం జరిగిందని తెలిపారు. రామగుండం ప్రాంతంలో ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టుల వల్ల నీరు అడుగంటి పోయి వ్యవసాయం కుంటు పడటం జరుగుతుందని, ఇప్పటి ప్రైవేటీకరణ వెంటనే ఆపాలని కోరారు. ఏప్రిల్ మాసంలో ఏడవ తారీఖున గోదావరిఖని ప్రెస్క్లబ్లో జరిగే రీజియన్ మహాసభను కార్మిక వర్గం విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో జైపాల్ సింగ్, బీరన్న వీరేశం, చందు, శంకర్ తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త

## ఫైనాన్స్ అప్పు తీర్చలేదని యువకుడుపై వేధింపులు

- పురుగుల మందు తాగి యువకుని ఆత్మహత్య

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



ఫైనాన్స్ అప్పు తీర్చలేదని ఓ యువకుడుపై ఫైనాన్స్ నిర్వహకుడు ఇష్టం వచ్చినట్లు ప్రవర్తించడంతో అవమానం భరించలేక సదరు యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన పట్టణంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే బంధువుల కథనం ప్రకారం మున్సిపల్ పరిధిలోని శాస్త్రి నగర్కు చెందిన వలస శివ సాయి (22) అనే యువకుడు ఫైనాన్స్లో కారు తీసుకొని నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. పట్టణంలోని నీరుకుల్ల రోడ్డుకు చెందిన మజాహర్ ఫైనాన్స్ నిర్వహకుడి వద్ద 70వేల రూపాయలు పది రూపాయల మిత్తికి అప్పుగా తీసుకున్నాడు. అట్టి డబ్బులు నెల తర్వాత తిరిగి ఇచ్చేస్తానని చెప్పి తిరిగి ఇవ్వలేదు. నెల తర్వాత మజాహర్ శివ సాయి ఇంటికి వచ్చి డబ్బులు ఇవ్వమని అడుగగా, మళ్లీ రెండు నెలల వాయిదా ఇవ్వమని అడిగితే ఆగేది లేదంటూ డబ్బులు ఇవ్వమంటే ఇస్తా లేవు భూమికి భారం అనుకుంటూ తిట్టి అతని వద్ద ఉన్న కారుని బలవంతంగా తీసుకొని పోయినాడు. నలుగురిలో అవమాన పరిచే విధంగా కారుని తీసుకొని పోయిండని మానసికంగా బాధపడుతూ ఒంటరిగా ఉంటూ ఎవరితో మాట్లాడకుండా ఒక్కడే ఉండేవాడు. 27న రాత్రి 11గంటల ప్రాంతంలో శివ సాయి ఇంట్లో ఉన్న ఏదో గుర్తు తెలియని గడ్డి మందు తాగి ఆత్మహత చేసుకొని తన స్నేహితులకు ఫోన్ చేసి నేను మజార్ చేయబట్టి ఆత్మహత్య చేసుకున్నానని తన స్నేహితునికి ఫోన్ ద్వారా తెలుపగా, వెంటనే సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజిఎంకు తీసుకెళ్లగా యువకుడు శివ సాయి శుక్రవారం ఉదయం మృతి చెందాడు. తండ్రి వలస శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రావణ్ తెలిపారు.

### శాస్త్రి నగర్లో విషాదం...

యువకుడు శివ సాయి మృతి చెందడంతో శాస్త్రినగర్కు చెందిన దాదాపు 400 మంది యువకులు పెద్ద ఎత్తున మండలంలోని కాట్నపల్లి స్టేజీ వద్ద నుంచి శాస్త్రి నగర్ వరకు యువకుని మృతదేహాన్ని డప్పు చప్పుల్లతో ర్యాలీగా తీసుకు వచ్చారు. తోటి స్నేహితుడు మృతి చెందడంతో యువకులు కన్నీరు మున్నీరయ్యారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సాయిరి మహేందర్ దగ్గరుండి అన్ని ఏర్పాట్లు చేశారు. యువకుని మృతదేహానికి పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు,మాజీ ఎంపీపీ వేముల రామ్మూర్తి నివాళి అర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## సింగరేణి కాంట్రాక్టు కార్మికుని ఆత్మహత్య

యైటింక్లయిన్కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి కాంట్రాక్టు కార్మికుడు గాజుల నర్సయ్య (35) గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధి వీర్లపల్లి ఓసిపి 3 సిహెచ్పి సమీపంలో ఆత్మహత్య చేసుకున్నాడు. గాజుల నర్సయ్య ఆర్జీ 2 ఓసిపి 3 సిహెచ్పిలో బెల్ట్ క్లీనింగ్లో కాంట్రాక్టు కార్మికునిగా విధులటు నిర్వహిస్తున్నాడు. అతనికి 15 సంవత్సరాల క్రితం లావణ్య అనే యువతితో వివాహం జరిగింది. వారికి ఇద్దరు పిల్లలున్నారు. మృతుడు గాజుల నర్సయ్య మద్యం సేవిస్తూ రోజూ భార్య, పిల్లలను పట్టించుకోకపోవడంతో 2 సంవత్సరాల క్రితం ఇంట్లో గొడవ జరిగి భార్య లావణ్య పుట్టింటికి వెళ్లి పోయింది. భార్య ఇంట్లో నుంచి వెళ్లిపోయినప్పటి నుంచి తీవ్ర మనోవేదనకు గురై మరింత మద్యానికి బానిస అయ్యాడు. దీంతో జీవితంపై విరక్తి చెంది క్షణికావేశంలో శుక్రవారం ఉదయం వీర్లపల్లి గ్రామ శివారులోని ఓసిపి 3 సిహెచ్పి వద్ద బొగ్గు రవాణా చేసే రైలు పట్టాలపై తల పెట్టి ఆత్మహత్య చేసుకున్నాడు. సంఘటన స్థలాన్ని జిడికె టూటౌన్ పోలీసులు పరిశీలించి, మృతుని సోదరుడు గాజుల మల్లేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న సిఐ బి.రవీందర్ తెలిపారు.

# రామగుండం రీజియన్ మహాసభను విజయవంతం చేయండి

**- తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం ప్ర.కా మిట్టపల్లి కుమారస్వామి**



యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.
రామగుండం రీజియన్ మహాసభను విజయవంతం చేయాలని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి కుమారస్వామి, ఆర్జీ 2 కార్యదర్శి వేగోళం కనకయ్య పేర్కొన్నారు. శుక్రవారం యైటింక్లయిన్‌కాలనీలోని ప్రెస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. నిధులు, నియామకాలతో ఏర్పడిన తెలంగాణకు గత రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి ప్రాంతానికి చేసింది ఏమీ లేదని ఆరోపించారు. ఉమ్మడి రాష్ట్రంలో 63వేల మంది కార్మికులు ఉంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కెసిఆర్ ప్రభుత్వం 39వేల మందికి కార్మికులను కుదించడం జరిగిందని తెలిపారు. సింగరేణిలో రాజకీయ జోక్యం ఎక్కువ కావడంతో ప్రతి విషయాన్ని నాయకులను ఆశ్రయించాల్సి వస్తుందని, ఈ ఆనవాయితీ సింగరేణికి పెను ప్రమాదంగా మారే అవకాశం ఉందని తెలిపారు. కార్మికులకు సంబంధించిన ఎలాంటి సమస్యలైనా కార్మిక సంఘాలతోటే పరిష్కారమవుతాయని, గతంలో అనేక పోరాటాల వల్లనే హక్కులు సాధించుకోవడం జరిగిందని తెలిపారు. రామగుండం ప్రాంతంలో ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టుల వల్ల నీరు అడుగంటి పోయి వ్యవసాయం కుంటుపడటం జరుగుతుందని, ఇప్పటికైనా ఇట్టి సమస్యను పరిష్కరించాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేటీకరణ వెంటనే ఆపాలని కోరారు. ఏప్రిల్ మాసంలో ఏడవ తారీఖున గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో జరిగే రీజియన్ మహాసభను కార్మిక వర్గం విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో జైపాల్ సింగ్, బీరన్న వీరేశం, చందు, శంకర్ తదితరులున్నారు.




## ఇఫ్తార్ విందులో పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



పెద్దపల్లి, ప్రభాతవార్త.
పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని ఎంబి గార్డెన్స్‌లో రేగుంట అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, ఎమ్మెల్సీ తానిపర్తి భాను ప్రసాద్ రావు ముఖ్య అతిథులుగా పాల్గొని, ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణా రావు మాట్లాడుతూ పవిత్ర మాసంగా జరుపుకునే రంజాన్ మాసాన్ని ముస్లిం సోదరులు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారని, వారందరికీ ఆ అల్లా సుఖ సంతోషాలను ప్రసాదించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ మత పెద్దలు, హజ్రత్ యుకుబ్షా, అంజత్, మశ్రత్, సర్వర్, అఖీం, ముస్తాఖ్, ఎం.ఎ.నదీమ్, ప్రజాప్రతినిధులు, మైనారిటీ సోదరులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలి



గోదావరిఖని, ప్రభాతవార్త.
సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలని సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాంకు తెలంగాణ కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ శుక్రవారం వినతి పత్రం అందజేసి కోరారు. ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి 94వ జీవోను రద్దు చేయించి, జీవో 22ను అమలు చేయించే విధంగా, కోల్ ఇండియా మాదిరిగా ఎనిమిది రాష్ట్రాలలో ఏ విధంగా అయితే జీతభత్యాలు, హక్కులు కల్పిస్తున్నారో అదేవిధంగా తెలంగాణలో ఉన్న సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు అమలు చేయించాలని ఈ వినతి ద్వారా కోరారు. మేడే కార్మిక దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం దీన్ని ప్రకటించాలని కోరారు. వినతి అందించిన వారిలో నాయకులు దాసరి ఎల్లయ్య ఉన్నారు.

## ఎక్సైజ్ శాఖ, టాస్క్‌ఫోర్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్, డిటిఎఫ్ పోలీసుల సంయుక్త దాడులు

*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 29 ప్రభాతవార్త*
ఎంపి ఎన్నికల సందర్భంగా సారా నిర్మూలనకై ప్రత్యేక డ్రైవ్ చేయాలని ఆదేశాలతో శుక్రవారం సూర్యాపేట జిల్లా ఎక్సైజ్ అధికారి లక్ష్మనాయక్ ఆధ్వర్యంలో హుజూర్‌నగర్ ఎక్సైజ్‌స్టేషన్ పరిధిలోని మఠంపల్లి, పాలకీడు మండలాల్లో పలు గ్రామాలలో హైద్రాబాద్ స్టేట్ ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్‌తోపాటు నల్లగొండ ఎన్‌ఫోర్స్‌మెంట్, సూర్యాపేట డిటిఎఫ్, కోదాడ, హుజూర్‌నగర్ ఎక్సైజ్ సిబ్బందితో కలిసి సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 40 లీటర్ల సారాతోపాటు 40 కేజీలబెల్లం, సారా తయారీకి ఉపయోగించే గ్యాస్‌స్టౌవ్, సిలిండర్‌ను స్వాధీనం చేసుకున్నారు. భీల్యానాయక్‌తండాకు చెందిన ధరావత్ సేవ్య, ధరావత్ పికి, బాణోతు సక్రిలను అరెస్ట్ చేశారు. అదే తండాకు చెందిన బాణోతు బికారి నుండి 40కిలోల బెల్లం, గ్యాస్‌స్టౌవ్, సిలిండర్‌ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. మంచ్యాతండాకు చెందిన భూక్య సైదా, కొత్తతండాకు చెందిన బాణోతు మార్వాడిల వద్ద సారా కలిగి ఉన్నందున వారిని అరెస్ట్ చేశారు. అదేవిధంగా మఠంపల్లి మండలంలోని భీల్యానాయక్‌తండా, పాత దొనబండతండా, కొత్తతండా, లాలితండా, మంచ్యాతండా, మీగడంపాడ తండాలతోపాటు పాలకీడు సివిల్ ఎస్ఐతో కలిసి బెట్టె తండాలో విస్తృతంగా దాడులు నిర్వహించి సుమారు 750 లీటర్ల బెల్లంవాష్‌ను ధ్వంసం చేశారన్నారు. ఈ దాడుల్లో జిల్లా ఎక్సైజ్ అధికారులు లక్ష్మనాయక్, ఎక్సైజ్ సిఐలు నాగార్జునరెడ్డి, చంద్రశేఖర్, రాకేష్, మల్లయ్య, వెంకన్నలతోపాటు, ఎస్ఐలు దివ్య, గోవర్ధన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బడుగు వర్గాల సంక్షేమం కోసం ఏర్పాటైన పార్టీ తెలుగుదేశం

**టిడిపి నియోజకవర్గ ఇంఛార్జ్ మండవ వెంకటేశ్వర్లుగౌడ్**



*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 29 ప్రభాతవార్త*
పేద, బడుగు వర్గాల సంక్షేమం కోసం ఏర్పాటైన పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలుగుదేశం పార్టీ నల్లగొండ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి, హుజూర్‌నగర్ నియోజ కవర్గ ఇంఛార్జ్ మండవ వెంకటేశ్వర్లుగౌడ్ అన్నారు. తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హుజూర్‌నగర్‌లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కేక్ కట్ చేసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ద్వారానే సామాజిక న్యాయం అమలు జరిగిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాలను చట్టసభలలోకి పంపించిన ఘనత తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్‌టిఆర్‌కు దక్కిందన్నారు. కేవలం కొన్ని వర్గాల చేతుల్లోనే ఉన్న రాజ్యాధికారంను అణగారిన వర్గాలకు అందేలా కృషి చేసిన నాయకుడు ఎన్‌టిఆర్ అని కొనియాడారు. ఎన్‌టిఆర్ ఆశయస్ఫూర్తితో చంద్రబాబునాయుడు సైతం పేద ప్రజల పక్షాన పోరాడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన తెలుగు ప్రజలందరికీ తెలుగుదేశం ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు కొమ్మగాని వెంకటేశ్వర్లుగౌడ్, పట్టణ గౌరవ అధ్యక్షులు తమ్మిశెట్టి రాములు, గరిడేపల్లి,మేళ్లచెరువు మండల పార్టీల అధ్యక్షులు కీసరి నాగయ్య, భుక్యా బాలాజీనాయక్, గరిడేపల్లి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లుగౌడ్, టిఎన్‌టియుసినాయకులు చల్లా రామకృష్ణ, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కస్తాల మహేష్, తెలుగు యువత నాయకులు గునుగుంట్ల తరుణ్‌గౌడ్, కీసరి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపారులకు ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే



గోదావరిఖని, ప్రభాతవార్త.
అభివృద్ధి పనుల్లో భాగంగా లక్ష్మినగర్‌లో రోడ్డు వెడల్పు పనులకు సహకరిస్తున్న వ్యాపారులకు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం ఆయన వ్యాపారులను కలుసుతూ నష్టం జరగకుండా చూస్తానని వారికి హామీ ఇచ్చారు. రోడ్డుపై షాప్స్ పెట్టుకొని జీవిస్తున్న ప్రతి ఒక్కరికి నేనున్నానంటూ మీకు ఎలాంటి నష్టం జరగకుండా వారికి ధైర్యానిస్తూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు

## మట్టపల్లిలో జరిగే ఎన్నికల సంయుక్త సమావేశాన్ని విజయవంతం చేయాలి

*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 29 ప్రభాతవార్త*
హుజూర్‌నగర్ నియోజకవర్గపరిధిలోని మట్టపల్లిలో నేడు జరిగే నల్లగొండ పార్లమెంట్ ఎన్నికల సమీక్ష సమావేశాన్ని విజయవంతం చేయాలని హుజూర్‌నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్‌రావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఇందిరాభవన్‌లో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మట్టపల్లిలో జరిగే పార్లమెంట్ ఎన్నికల సమీక్ష సమావేశానికి ఏఐసిసి ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ, ఏఐసిసి సెక్రటరీ రోహిత్‌చౌదరి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర నీటిపారుదల, సివిల్ సప్లయ్‌శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఆర్అండ్‌బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, పిసిసి కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్‌గౌడ్, పలువురు ఎమ్మెల్యేలు ముఖ్య అతిథులుగా రానున్నట్లు తెలిపారు. కావున ఈ సమావేశానికి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎంపిపి గూడెపు శ్రీనివాస్, సాముల శివారెడ్డి, గెల్లి రవి, జక్కుల మల్లయ్య, దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, కోతి సంపత్‌రెడ్డి, కస్తాల శ్రావణ్, చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, రవినాయక్, గల్లా వెంకటేశ్వర్లు, ముశం సత్యనారాయణ, ఎడవెల్లి వీరబాబుతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. లక్ష్మి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వర్కింగ , శ్రావణి, పలువురు మహిళ నాయకులు పాల్గొన్నారు.

# కేటీఆర్ మీ కుటుంబ పార్టీ భూస్థాపితం కాబోతుంది

సంగెం, మార్చి 29, (ప్రభాతవార్త):- అన్నా కేటీఆర్ ఇక మీ కుటుంబ పార్టీ భూస్థాపితం కాబోతుంది అని సంగెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చొల్లేటి మాధవరెడ్డి అన్నారు. ఈ నెల 27న బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కల్వకుంట్ల తారకరామారావు ఏకవచన సంభోదనతో అనుచిత వ్యాఖ్యలు చేసిన దానిపై శుక్రవారం రోజున కేటీఆర్‌పై కేసు నమోదు చేయాలని సంగెం పీఎస్‌లో ఎస్సై నరేష్‌కు మాధవరెడ్డి ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ నాయకులు పిటీషన్ ఇచ్చారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి డబ్బుల సంచులు మోసుకెల్తున్నాడని కేటీఆర్ రేవంత్ రెడ్డిపై బహిర్గతంగా కించే పరిచే అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు సంగెం మండల కాంగ్రెస్ పార్టీ పీఎస్‌లో కేటీఆర్‌పై కేసు నమోదు చేయాలని ఎస్సైకి పిటీషన్ ఇచ్చామని అని తెలిపారు. కేటీఆర్ మీ చెల్లె కవిత తీహార్ జైల్లో ఊచలు లెక్కిస్తుంటే నీకు మతి భ్రమించి మాట్లాడుతున్నావు. ఒక మాజీ సీఎం కూతురు ఒక మహిళగా దేశ చరిత్రలోలేని విధముగా లిక్కర్ స్కామ్ దందాలో చేతులు కలిపి నేరస్తురాలుగా రిమాండ్ ఖైదీగా జైల్లో ఊచలు లెక్కబెడుతుంటే ఇది మహిళలోకానికి అవమానకరంగా లేదా కేటీఆర్, నీ చెల్ల చేసిన సిగ్గుమాలిన పనికి దేశ మహిళలు తల దించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడ్డదని ఆయన దుయ్యపడ్డారు. మీ పదేళ్ళ పాలనలో తెలంగాణను దోచుకున్నది, దాచుకున్నది మీ కుటుంబ అవినీతి దందా అంతా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలిసే రాష్ట్రంలో మీ పార్టీని ఓడించారని కేటీఆర్ మీ కుటుంబ పార్టీ రాబోయే రోజుల్లో త్వరలోనే భూస్థాపితం కాబోతుందని అన్నారు. కేటీఆర్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌పై నీవు మాట్లాడిన వ్యాఖ్యలను ఉపసంహరించుకొని బేషరతుగా క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.



త్వరలో జరగనున్న లోక్ సభ ఎన్నికలలో మిమ్ములను తెలంగాణ ప్రజలు బొంద పెట్టుడు ఖాయమన్నారు. నీవు మాట్లాడిన అనుచిత వ్యాఖ్యాలకు బహిరంగంగా క్షమాపణలు చెప్పకపోతే మీరు తెలంగాణలో ఎక్కడ తిరగబో నివ్వమని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ అధికార ప్రతినిధి జనగాం రమేష్, మండల నాయ కులు గుగులోత్ ఈర్య నాయక్, జగన్నాథ చారి, కరుజుగుత్త గోపాల్, ఆగపాటి రాజ్‌కుమార్, టి.సాంబయ్య తదితరులు మండల నాయకులు పాల్గొన్నారు.

# నిస్సిగ్గుగా రాజీనామా చెయ్...

- -పచ్చి అవకాశవాది కడియం
- -కడియం ఎమ్మెల్యేగా రాజీనామా చేయాలని డిమాండ్..
- -రాజకీయ చీడపురుగు కడియం
- -బ్లాక్ మెయిల్ చేసి పదవులు పొందుతారు
- -కనీస నైతికతలేని నేత కడియం
- -దళిత నాయకులను ఎదగనీయని కుట్రదారు
- -బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు,మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

ప్రభాతవార్త-సుబేదారి: కుట్రలు, కుతంత్రాలు చేసి అధిష్టానానికి తప్పుడు సమాచారం అందిస్తూ,నీచమైన రాజకీయలు చేసిన వ్యక్తి కడియం శ్రీహరి అని,కనీస నైతికత,వయస్సు పై గౌరవం ఉంటే ముందుగా స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి తర్వాత ఏ పార్టీలోనైనా చేరాలని కడియం శ్రీహరికి మాజీ చీఫ్ విప్ హనుమకొండ బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ డిమాండ్ చేశారు.నిత్యం నీతులు చెప్పే శ్రీహరి కనీసం ఈ సారైనా పాటించాలని సూచించారు.ఏ పార్టీలో ఉన్నా,స్వలాభం కోసం,నీ రాజకీయ ఎదుగుదల కోసం ఆ పార్టీలో తనకన్నా ముందున్న నాయకులను,కార్యకర్తలను అణచివేసే అహంకారపూరితంగా వ్యవహరించిన కుట్రలు అనేకం ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.గతంలో టీడీపీలో పని చేసినప్పుడు ఆ పార్టీ నేత చంద్రబాబును బ్లాక్ మెయిల్ చేసి అనేక పదవులు అనుభవించారని గుర్తు చేశారు. ఎదుగుతున్న దళిత నాయకులపై కుట్రలు చేసి, చాడీలు చెప్పిన నీచమైన చరిత్ర అంటూ విమర్శించారు.గత అహంకారపూరిత చర్యలు మరిచి తెలంగాణ కోసం నేను,కేటీఆర్,పెద్ది నిస్వార్థంతో పార్టీలోకి ఆహ్వానించామన్నారు.బిఆర్ఎస్‌కి రాగానే నీ స్వార్థానికి విజయరామారావు, రాగమళ్ళ పరమేశ్వర్, దొమ్మాటి సాంబయ్య, పసునూరి దయాకర్, అరూరి రమేష్‌లు నీ కోసం,నీ పదవుల కోసం బలైపోయారని వివరించారు.సిట్టింగ్ ఎమ్మెల్యేను రాజయ్యను కాదని నీకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించారన్నారు. నీతి,నిజాయితీ అంటూ నీవు బ్లాక్ మెయిల్ చేసి నీ బిడ్డ కోసం వరంగల్ ఎంపీ టికెట్ సాధించావని వివరించారు.నీ మీద, కావ్య అభ్యర్థిత్వంపై అనేక మంది ఉద్యమకారులు, దళిత సంఘాలు వ్యతిరేకించినా వారిని ఒప్పించే ప్రయత్నం చేశారన్నారు.కానీ,రాత్రికి రాత్రే కాంగ్రెస్ పార్టీతో ప్రత్యేక ప్యాకెజీ ఏర్పాటు చేసుకుని నువ్వు, నీ బిడ్డ ఒ లేఖను విడుదల చేయడం సిగ్గుచేటన్నారు.

**పదవులన్నీ అనుభవించిన కడియం: పెద్ది**

పార్టీలోకి వచ్చిన కొద్ది కాలానికే ఎన్ని పదవులు ఉంటే అన్నింటిని అనుభవించిన చరిత్ర కడియం శ్రీహరిదంటూ నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గుర్తు చేశారు.పార్టీ అన్నీ పదవులను అనుభవించిన అధికారం కోల్పోగానే ద్రోహం చేసే చరిత్ర కడియం శ్రీహరిదంటూ విమర్శించారు.ఇప్పటి నుంచి శ్రీహరి రాజకీయ విలువలు, నిజాయితీ అంటూ నీతులు చెప్పడం మానుకోవాలని సూచించారు.ఏ మాత్రం చిత్తశుద్ది ఉన్నా ఎమ్మెల్యేగా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఉద్యమకాలమంతా టీడీపీలో ఉండి తర్వాత టీఆర్ఎస్‌లో చేరినా నీకు ఎంపీ పదవి,ఆ తర్వాత ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ, నీ కోసం వరంగల్ ఎంపీ ఉప ఎన్నికలు తెచ్చారని వివరించారు.తర్వాత ఖాళీగా ఉంటున్నావంటే మరో సారి ఎమ్మెల్సీ ఇచ్చారని చెప్పారు. ఎమ్మెల్సీగా ఉంటూ స్టేషన్ ఘన్పూర్‌లో రాజకీయం చేస్తే అక్కడి సిట్టింగ్ ఎమ్మెల్యేను కాదని నీకు ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చారన్నారు.తాజాగా నీ బిడ్డకు ఎంపీ టికెట్ సైతం ఇచ్చారని చెప్పారు.ఇన్ని పదవులు అనుభవించేందుకు ఎందరో దళిత,ఉద్యమ నాయకులు త్యాగాలు చేశారని అంశాన్ని గుర్తుంచుకోవాలన్నారు.ఇప్పుడు రాత్రికి రాత్రి కాంగ్రెస్‌లో చేరేందుకు ప్యాకేజీకి సిద్ధమయ్యావని అధికారం ఎక్కడ ఉంటే అక్కడ ఉంటూ నీతులు చెప్పడం నీకు రివాజుగా మారిందన్నారు.కడియం శ్రీహరి లాంటి వ్యక్తుల నుంచి కాంగ్రెస్ పార్టీ వాళ్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.రేవతి నుంచి కాంగ్రెస్‌లో కూడా ఇద్దరిని కలువనియ్యరని గుర్తుచేశారు.మా పార్టీ నుంచి వచ్చే వారి పట్ల కాంగ్రెస్ నాయకులు జాగ్రత్తవహించాలని హెచ్చరించారు.

**దళిత ద్రోహి : కడియం**

జడ్పీ చైర్ పర్సన్ సుధీర్ కుమార్ మాట్లాడుతూ బిఆర్ఎస్‌కు షాక్ అని అంటున్నారు.కానీ,ఇది కాంగ్రెస్‌కే షాక్ అని అన్నారు. ఎందుకంటే ఏ ఎమ్మెల్యేను ఒర్వకుండా, దళితులను ఎదుగనియకుండా చేశారని అన్నారు. కడియం శ్రీహరి దళిత ద్రోహి అని అన్నారు. ఉద్యమకారుడు, కార్పొరేటర్ జోరిక రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కూడా ఏ ఒక్క దళితున్ని కూడా ఎదగకుండా చేస్తారని అన్నారు. కుట్రలు, కుతంత్రాలు చేసి దళిత నాయకులను



బలహీన పరుస్తారని విమర్శించారు.దీనివల్ల కాంగ్రెస్ పార్టీకి నష్టమే కాని, లాభం కాదని అభివర్ణించారు.ఈ మీడియా సమావేశంలో జడ్పీచైర్మెన్ సుధీర్‌కుమార్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు వల్లా ధర్మారెడ్డి, గండ్ర వెంకట రామణారెడ్డి, నన్నపునేని నరేందర్, మాజీ చైర్మన్‌లు నాగుర్ల వెంకటేశ్వర్లు, మర్రి యాద వరెడ్డి, సుందర్ రాజ్ యాదవ్, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మైనారిటీ నేత నయీమొద్దీన్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం వద్ద కడియం దిష్టి బొమ్మ దహనం చేశారు.

## టీఎస్‌డబ్ల్యూఆర్ గురుకుల ప్రవేశం కోసం దరఖాస్తు ఆహ్వానం

దుగ్గొండి, మార్చి 29, (ప్రభాతవార్త)



సాంఘీక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాల దుగ్గొండి 6,7,8,9వ తరగతిలో అందుబాటులో గల బ్యాక్లాగ్ ఖాళీల(బిఎల్పి) సీట్లను బర్తీ చేయుటకు 2024-25 విద్యా సంవత్సరం కొరకు తెలంగాణ అంతటా ఉన్న తెలంగాణ సాంఘీక గురుకుల(టీఎస్‌డబ్ల్యూఆర్) విద్యాలయాలు, తెలంగా గిరిజన సంక్షేమ గురుకుల (టిటిడబ్ల్యూఆర్) విద్యాలయాల్లో ప్రవేశం కొరకు అర్హులైన విద్యార్థుల నుండి దరఖాస్తు కోరుతుంది. ఆన్‌లైన్ ఫారం కొరకు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.టిఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్.ఏసీ.ఇన్‌ని సంప్రదించాలని, దుగ్గొండి టిఎస్‌డబ్ల్యూఆర్ఎస్ ప్రిన్సిపాల్ జీ.రజిని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## సమస్యలతో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి పోటెత్తిన ప్రజలు

వరంగల్ కలెక్టరేట్, మార్చి 29, (ప్రభాతవార్త):- వరంగల్ తూర్పు నియోజకవర్గం ఇన్ని రోజులు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లేకపోవడంతో సమస్యలు తెలుపుకునేందుకు వీలు లేక పోగ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిసి, గత రెండు రోజుల క్రితం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ప్రారంభించగ ఆ విషయం తెలుసుకొని ప్రజలు శుక్రవారం పలు సమస్యలతో వరంగల్‌లోని ఓ సిటీలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి ప్రజలు పోటెత్తి తరలి వచ్చి వినతి పత్రాలు అందజేశారు. నగరంలో చాలా చోట్ల ప్రజల సమస్యలు ఉన్నాయంటూ చెప్పడం జరిగింది. సమస్యలతో వినతి పత్రాలు అందించిన వారిలో ఎక్కువ జక్కులొద్దీలోని గుడిసే వాసులు పెద్ద ఎత్తున తరలివచ్చి వారి సమస్యలను మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావుకి విన్నపించుకున్నారు. మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు వెంటనే స్పందించి మీ సమస్యలు మా ఇంటి సమస్యగా భావిస్తున్నామని అన్నారు. అధికారులతో చర్చించి ప్రతి ఒక్కరి సమస్యలు తీరుస్తానని అన్నారు.

## యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకులు అందరిని రెగ్యులరైజ్ చేయాలి

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 29 (ప్రభాతవార్త) :



తెలంగాణ రాష్ట్రంలోని 14విశ్వవిద్యాలయాలలో పనిచేసే 1445మంది కాంట్రాక్టు అధ్యాపకులు అందరిని రెగ్యులరైజ్ చేయాలని శుక్రవారం హన్మకొండలోని వారి నివాసంలో తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ మహ్మద్ రియాజ్‌ని తెలంగాణ ఆల్ యూనివర్శిటీస్ కాంట్రాక్టు టీచర్ జేఏసీగా కలిసి ప్రభుత్వం దృష్టికి తీసుకపోయి విశ్వవిద్యాలయాలలో పని చేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులు అందరిని రెగ్యులరైజ చేసే విధంగా ప్రయత్నం చేయాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. దానికి స్పందిస్తూ డాక్టర్ మహ్మద్ రియాజ్ మాట్లాడుతూ తాను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ఆల్ యూనివర్శిటీస్ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోధ్, ఆర్.ప్రసాద్, డా.కె.మధుకర్‌రావు, డా.చీకటి శ్రీనివాస్, డా.విజయ్ తదితరులు పాల్గొన్నారు.

మంథని వార్త

# మంథనిలో ఘనంగా గుడ్‌ఫ్రైడే వేడుకలు

మంథని - ప్రభాతవార్త

గుడ్‌ఫ్రైడేను పురస్కరించుకుని మంథని పట్టణంలో క్రైస్తవుల ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్ర వారం పట్టణంలోని శ్రీపాదకాలనిలోని సియోను చర్చి ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. యేసు క్రీస్తు శిలువ వేసిన విధంగా చిన్నారులు శిలువ ఎక్కి ప్రజలను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాస్టర వల్లూరి ప్రభాకర్ మాట్లాడుతూ గుడ్‌ఫ్రైడేని క్రైస్తవులు పవిత్రంగా భావిస్తారని ఈ సందర్భంగా మానవుల కోసం యేసుక్రీస్తు చేసిన త్యాగాలను స్మరించుకోవటం జరుగు తుందన్నారు. శాంతి, సహనం, అహింసా, సౌభాతృత్వంలను యేసు క్రీస్తు తన ఆదరణీయమైన జీవితం ద్వార సమస్త మానవాళికి సందేశంగా ఇచ్చాడన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు పెం ద్రు ప్రసన్నకుమార్, దూడ మహేశ్, కల్వల సామేల్, ఆజ్మీర దయారాజ్, మార్క్, గద్దల రాజేశ్, సంఘం పెద్దలు అంకరి కుమార్, రామగిరి కుమార్, రమేష్, దాసరి సదానందం తదితరులు పాల్గొన్నారు.



## నియోజకవర్గ వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షులుగా శ్రీకాంత్

పాలకుర్తి, ప్రభాత వార్త:



పాలకుర్తి మండలానికి చెందిన రానాపూర్ గ్రామస్తుడు దండుగుల శ్రీకాంత్ మంథని నియోజకవర్గం వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షునిగా నియామకమయ్యారు. ఈ మేరకు వడ్డెర సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి అయిత మల్లు శ్రీకాంత్ నియామకం ఉత్తర్వులు జారీ చేశారు. గత కొద్ది రోజులుగా వడ్డెర సంఘం బలోపేతం కొరకు మండలంలో శ్రీకాంత్ పని చేస్తున్నారు. ఈయన సేవలను గుర్తించి జిల్లా కమిటి సిఫార్సు మేరకు శ్రీకాంత్‌ను నియోజకవర్గం అధ్యక్షునిగా ఎంపిక చేశారు. తన నియామకం కొరకు సహకరించిన జిల్లా కమిటి నాయకులకు శ్రీకాంత్ కృతజ్ఞతలు వ్యక్తం చేశారు.

## అక్రమ ఇసుక రవాణాపై కొరడా

### జేసీబీతో పాటు ఆరు ట్రాక్టర్లతో పరారు

### నాలుగు ట్రాక్టర్లను పట్టుకొని పోలీసు స్టేషన్‌కు తరలింపు



**చందుర్తి- ప్రభాతవార్త** రాత్రిపూట అక్రమంగా ఇసుక తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను చందుర్తి ఎస్సై శ్రీకాంత్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి పట్టుకొని పోలీసు స్టేషన్‌కు తరలించారు. వివరాల్లోకి వెళ్లితే చందుర్తి మండలం ఆశిరెడ్డిపల్లె శివారులోని కొత్త చెరువు శివారు ప్రాంతం నుంచి ఇసుక అక్రమంగా తరలిస్తున్న సమాచారం మేరకు కానిస్టేబుల్ వెళ్లగా తరలిస్తున్న స్థలానికి వెళ్లగా జేసీబీతో పాటు ఆరు ట్రాక్టర్లతో ఇసుక స్మగర్లు పరారు కాగా మిగిలిన నాలుగు ట్రాక్టర్లను పోలీసులు అడ్డగించి పట్టుకున్నారు. రాత్రి పూట ఇసుక అక్రమ రవాణా జరుగుతున్న సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకొని నాలుగు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకొని పోలీసు స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.



## చందుర్తికి చేరిన గోదావరి జలాలు

చందుర్తి, ప్రభాతవార్త.



శ్రీపాద ఎల్లంపల్లి గోదావరి జలాలు చందుర్తి మండలానికి శుక్రవారం చేరాయి. వేములవాడ నియోజక వర్గానికి గోదావరి జలాలను విడుదల చేయాలని వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డికి విజ్ఞప్తి చేయగా, అధికారులు గోదావరి జలాలను విడుదల చేశారు. ఈ గోదావరి జలాలు మరో వారం రోజుల ముందు విడుదల చేస్తే రైతులకు లాభం చేకూరేదని మండల రైతులు తెలిపారు. గోదావరి జలాల విడుదలతో రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీటికి ఉపయోగపడనుంది.

## ప్రజలు ఎలాంటి మధ్యవర్తులను, దళారులను నమ్మవద్దు

### -- ఎస్ఐ దూలం పృథ్వీరాజ్ గౌడ్



**బోయినిపల్లి, ప్రభాత వార్త:** ప్రజలు ఎలాంటి మధ్యవర్తులను, దళారులను నమ్మకుండా నేరుగా పోలీస్ స్టేషన్ వచ్చి ఫిర్యాదు చేయవచ్చునని ఎస్ఐ దూలం పృథ్వీరాజ్ గౌడ్ తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం వరదవెల్లి గ్రామంలో మీకోసం ప్రోగ్రాంలో దొంగతనాల గురించి, సైబర్ క్రైం గురించి, షీ టీం గురించి, భూ తగదాల గురించి, ఎన్నికల గురించి సబ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ... ఎలాంటి పైరవీలు గానీ, మధ్యవర్తులు గాని అవసరం లేకుండా నేరుగా పోలీస్ స్టేషన్ కు వచ్చి దరఖాస్తు చేసినట్లయితే బాధితులకు తగిన న్యాయం చేస్తామని తెలిపారు.

## ఉపాధి పనుల్లో కనీస సౌకర్యాలు కల్పించాలి

సంస్థాన్‌నారాయణపురం, మార్చి 29 ప్రభాతవార్త

ఉపాధి హామీ పథకంలో పనిచేసే ప్రాంతాల్లో కూలీలకు కనీస సౌకర్యాలు, మౌళిక వసతులు కల్పించాలని బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు తెలంగాణ భిక్షం శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వేసవిలో విస్తృతంగా సాగుతున్న పనుల వద్ద కనీస సౌకర్యాలు లేక కూలీలు ఇబ్బందులు పడుతున్నారని, నీరు, నీడ సదుపాయాలతో పాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందించాలన్నారు.

## మానిఫెస్టో కమిటీ చైర్మన్ సన్మానించిన మున్నూరుకాపు సంఘం నాయకులు

మంథని - ప్రభాతవార్త



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ మానిఫెస్టో కమిటీ చైర్మన్‌గా నియమితులైన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబును శుక్రవారం మున్నూరు కాపు సంఘం మహానాడు గ్రేటర్ హైదరా బాద్ అధ్యక్షుడు గడ్డి రాజ శేఖర్, పెద్దపల్లి జిల్లా కన్వీనర్ ఇనుముల సతీష్ హైదరాబాద్ లోని ఆదర్శనగర్‌లోని న్యూ ఎమ్మెల్యే క్వార్టర్లలో సన్మానించారు. గత ప్రభుత్వంలో మున్నూరు కాపు సంఘం కుల సోదరుల అభివృద్ధి కోసం అసెంబ్లీ లో చర్చించి నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలో మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటుకు సహకరించిన మంత్రి శ్రీధర్‌బాబుకు వారు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు మెచ్చే మానిఫెస్టోను రూపకల్పన చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మున్నూరు కాపు సంఘం నాయకులు తిరుపతిపటేల్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ ప్రజల కోసం పుట్టిన పార్టీ : మువ్వా అరుణ్‌కుమార్

హాలియా, ప్రభాతవార్త. మార్చి 29:

తెలుగుదేశం పార్టీ ప్రజల కోసం పుట్టిన పార్టీ అని నాగార్జునసాగర్ నియోజక వర్గ ఇన్‌చార్జ్ మువ్వా అరుణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం తెలుగు దేశం పార్టీ 42వ అవిర్భావ దినోత్సవం సందర్భంగా అనుముల మండలం కొత్తపల్లి గ్రామంలో టీడీపీ జెండాను అవిష్కరించి కార్యకర్తలకు, ప్రజలకు శుభాకాంక్షలను తెలియజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అంధ్రప్రదేశ్‌లో వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం కాయమని, మరో ఐదేళ్లలో తెలంగాణలో కూడా టీడీపీ అధికారం చేపడుతుందని ఎవరూ అధైర్యపడవద్దని కార్యకర్తలకు ధైర్యాన్ని నింపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు మందా తిరుపతి, సుబ్బు బలరాంరెడ్డి, కంచర్ల వెంకన్న, కుమురుకోటి వెంకన్న, దాసరి సైదులు, కూరాకుల శ్రీనివాస్, నర్రా పాపయ్య, కర్ణె రమణారెడ్డి, గర్నెకుంటా బిక్షం, రావిళ్ల భాస్కర్, ఎల్లయ్య, ఏసు, కనకరాజు శ్రీనివాస్, బొద్దు కిరణ్, వేముల రామస్వామి, ముజ్జ రవి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

సంస్థాన్‌నారాయణపురం, మార్చి 29 ప్రభాతవార్త

ఓటిడిపితోనే పేద వర్గాలోల , సమాజంలో ప్రత్యేక గుర్తింపు లభించిందని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి అయిలయ్య యాదవ్ అన్నారు. సంస్థాన్‌నారాయణపురం మండలంలో శుక్రవారం టిడిపి 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్ల అర్పించారు. పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటేల్, పట్వారీ వ్యవస్థను రద్దు చేసి మాండలిక వ్యవస్థను ఏర్పాటు చేసిన ఘనత టిడిపిదేనన్నారు. టిడిపి ఆవిర్భావంతో రాష్ట్రంలో రాజకీయ చైతన్యం వచ్చిందన్నారు. పేద ప్రజల సంక్షేమానికి టిడిపి ప్రభుత్వం ఎనలేని సేవలు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ఏర్పుల సుదర్శన్, నాయకులు అవ్వారి సుబ్బారావు, ముత్యాల విజయ్‌కుమార్, కొలను వేణుగోపాల్‌రెడ్డి, మాజీ సర్పంచు శ్రీపతి రాంరెడ్డి, నాయకులు నర్రి నర్సింహా, పగిళ్ల రవీందర్, గోపరాజు భిక్షం, వలిగొండ మాధవ్, వావిళ్ల సత్తయ్య, మెగుదాల రాములు, బొద్దుపల్లి అంజయ్య, అప్పిడి మల్లారెడ్డి, నల్లబోతు నరసింహ, యాదయ్య తదితరులున్నారు.

# కర్షక మిత్రను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**ఊటూర్ సొసైటీ అధ్యక్షుడు ముద్దసాని ప్రదీప్‌రెడ్డి**

**లక్ష్మీపూర్‌లో సర్వసభ్య సమావేశం రసభాస**

మానకొండూర్, ప్రభాతవార్త :

రైతులకు కర్షకమిత్ర ద్వారా సంఘం ఆధ్వర్యంలో రుణాలు అందజేస్తున్నామని సద్వినియోగం చేసుకోవాలని ఊటూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు ముద్దసాని ప్రదీప్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఊటూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశం రసభాసగా కొనసాగింది. ఊటూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు ముద్దసాని ప్రదీప్‌రెడ్డి అధ్యక్షతన లక్ష్మీపూర్‌లో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా సొసైటీ సీఈఓ ముట్టిపల్లి రవీందర్ చైర్మన్‌తో పాటు డైరెక్టర్లను వేధికపైకి రావాలని ఆహ్వానించగా డైరెక్టర్లను అని చూడకుండా చైర్మన్ అవమాన పరుస్తున్నారని అసహనం వ్యక్తం చేస్తూ జేరిపోతుల సతీష్, పడాల చక్రవర్తిగౌడ్, మందల సంపత్‌రెడ్డి, పల్లె సత్యనారాయణరెడ్డి, దొమ్మటి మల్లేష్‌గౌడ్,



రేపాక భాగ్యమ్మ, 6గురు సభ వేధికపై కూర్చోకుండా సభ్యులతో పాటు కూర్చున్నారు. సంఘం రైతులకు డైరెక్టర్లకు మధ్య కాసేపు సమావేశం రసబాస కొనసాగింది. అనంతరం సీఈఓ రవీందర్ అర్థ వార్షిక నివేధిక, ఆదాయ వ్యయాలు ఎజెండా అంశాలను సంఘం సభ్యులకు చదివి వినిపంచారు. ఈ సందర్భంగా గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వడ్ల కొనుగోలు చేయాలని పలు గ్రామాల రైతులు సభ దృష్టికి తీసుకువచ్చారు. వెల్ది గ్రామంలో 1197 సర్వే నెంబర్‌లో మూడెకరాల భూమిని ప్రభుత్వం కేటాయించినప్పటికీ రైస్ మిల్ ఎందుకు నిర్మించలేకపోతున్నారని గ్రామ రైతులు అడిగారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ ముద్దసాని ప్రదీప్‌రెడ్డి మాట్లడుతూ సొసైటీ పరిధి గ్రామాలలో తరుగు లేకుండా వేసవికాలం వరిపంట వడ్లను రైస్ మిల్లర్లు కొనుగోలు చేసే విధంగా తన వంతు కృషిచేస్తానని రైతులకు హామీఇచ్చారు. ప్రతి కొనుగోలు సెంటర్ వద్ద గ్రామంలోని ఐదుగురు సభ్యులను నియమించి కొనుగోలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన బోనస్ 500రైతులకు అందేలా సొసైటీ సభ్యుల ఆమోదంతో తీర్మానం చేస్తామని తెలిపారు. సొసైటీ పరిధిలోని పెట్రోల్ బంకును నెలరోజుల్లో అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. సీడ్ ప్లాంట్ ఓవర్ డ్యూ డబ్బులు ఇవ్వాల్సి న యాజమాన్యాలపై కోర్టులో చెక్కు బౌన్స్ కేసులు వేసామని త్వరలోనే డబ్బులు రికవరీ అవుతాయని సభ్యులకు తెలిపారు. అంతేకాకుండా సంఘం రైతులకు సొసైటీ తరఫున బోనస్ అందించాలన్నదే తన లక్ష్యమని ప్రదీప్‌రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ ఎడ్ల సతీష్‌కుమార్, డైరెక్టర్లు ఎర్ర మల్లయ్య, కంకణాల నరసింహారెడ్డి, జాంత లక్ష్మి, అసిస్టెంట్ సీఈఓ ఎడ్ల స్వామిరెడ్డి, మాజీ జడ్పీటీసీ సుగుణాకర్, రైతులు, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

# సొంతగూటికి మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి

**బీజేపీ పార్టీలో నుండి కాంగ్రెస్‌లోకి**

**నియోజకవర్గంలో మారుతున్న రాజకీయ సమీకరణాలు**

మానకొండూర్, ప్రభాతవార్త :

మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ బీజేపీ పార్టీకి రాజీనామచేసి సొంతగూటి కాంగ్రెస్ పార్టీలో శుక్రవారం చేరారు. హైదరాబాద్‌లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మతి దీపదాస్‌మున్షి సమక్షంలో మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ బీజేపీ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల్లో మానకొండూర్ బిఆర్ఎస్ టికెట్ ఆశించినప్పటికీ పార్టీ టికెట్ ఇవ్వకపోవడంతో ఆరెపల్లి మోహన్ బిఆర్ఎస్



పార్టీకి రాజీనామచేసి బీజేపీ పార్టీలో చేరారు. మానకొండూర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆరెపల్లి మోహన్ పోటీలో నిలబడగా ఓటమి చెందారు. దీంతో పార్లమెంట్ టికెట్ ఆరెపల్లి మోహన్ ఆశించినప్పటికీ బీజేపీ పార్టీలో ప్రాధాన్యత ఇవ్వకపోవడంతో బీజేపీ పార్టీకి ఆరెపల్లి మోహన్ రాజీనామా చేస్తూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి రాజీనామ లేఖను అందజేశారు. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్, తెలంగాణ కో ఇంచార్జీ రోహిత్‌చౌదరి, ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జి మతి దీపదాస్‌మున్షి సమక్షంలో ఆరెపల్లి మోహన్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీజేపీ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలోకి విచ్చిన ఆరెపల్లి మోహన్‌కు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ నేతలు స్వాగతం పలికారు. కాంగ్రెస్ పార్టీ సొంతగూటికి ఆరెపల్లి మోహన్ చేరారని పలువురు చర్చించు కుంటున్నారు.

# పార్టీ నుండి వెళ్ళేవారందరు బ్రోకర్‌లే

**బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు**

మానకొండూర్, ప్రభాతవార్త :

మానకొండూర్ బిఆర్ఎస్ పాలనలో పదేళ్లపాటు పదవులు అనుభవించి, స్వార్థపరులు, అవకాశం కోసం బిఆర్ఎస్ పార్టీలో నుండి వెళ్లే వారందరు బ్రోకర్లే అని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటుచేసి విలేఖరుల సమా వేశంలో మాట్లాడుతూ గేట్లు ఓపెన్ చేసింది కాంగ్రెస్ పార్టీ కాదని, బిఆర్ఎస్ పార్టీలోని దొంగలను పార్టీ నుండి వెళ్లగొట్టేందుకే కేసీఆర్ గేట్లు ఓపెన్ చేశారని తెలిపారు. బిఆర్ఎస్ పదేళ్ల కేసీఆర్ పాలనలో పార్టీ నేతలు పదవులు అనుభవించి, పార్టీ ఓటమితో జీర్ణించుకోలేని పార్టీ ద్రోహులు వెళ్లడం సిగ్గుచేటన్నారు. బిఆర్ఎస్ పార్టీలోనుండి వెళ్తున్న వారికి కాంగ్రెస్, బీజేపీ టికెట్లు ఇస్తే ప్రజలు వారిని ఓడించక తప్పదన్నారు. తెలంగాణ ఉధ్యమంలో కేసీఆర్ రాష్ట్ర అభివృద్ధి కోసం అన్ని రాజకీయ పార్టీ నేతలను కల్పుకపోయారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీని వీడి కడియం శ్రీహరి, కేకే రావు, రామ్మోహన్, పట్నం మహేందర్, ఆరూరి రమేష్, దయాకర్, సీతారాంనాయక్, వెంకటేష్ వీరితోపాటు ఎందరికో రాజకీయ భవిష్యత్తు ఇచ్చిందే కేసీఆర్ అన్నారు. పార్టీని వీడే ద్రోహులతో బిఆర్ఎస్ పార్టీకి ఎలాంటి నష్టం లేదన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీకి అభ్యర్థులు కరువయ్యారన్నారు. దీంతో బిఆర్ఎస్ పార్టీ నుండి వీడి వెళ్తున్న దొంగలకు కాంగ్రెస్, బీజేపీ టికెట్లు ఇవ్వడం సిగ్గుచేటన్నారు. బిఆర్ఎస్ ఫౌండేషన్



బలంగా ఉందని, కేసీఆర్ వెంట నేడు ఉన్న వారంతా నికాసైన కార్యకర్తలు, ఉధ్యమకారులన్నారు. బిఆర్ఎస్ కార్యకర్తలు ఆందోళన చెందవద్దని రాబోయే రోజుల్లో పార్టీకి మంచి రోజులు రానున్నాయన్నాయని తెలిపారు. పార్టీని వీడి వెళ్లిన నేతలకు తిరిగి వస్తే గేట్లు క్లోజ్ చేసుకోవడం తప్పదన్నారు. జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బోయిన్పల్లి వినోద్‌కుమార్ గెలుపొందడం ఖాయమని జివిఆర్ ధీమవ్యక్త చేశారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, మండల బిఆర్ఎస్ నాయకులు గోపాల్‌రెడ్డి, శాతరాజు యాదగిరి, ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, నెల్లి శంకర్, వంశీధర్‌రావు, ఆంజనేయులు, పిండి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



టిడిపి పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పార్టీ శ్రేణులు జిల్లా కేంద్రంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షుడు అక్కపాక తిరుపతి, పెద్దపల్లి పార్లమెంట్ ఉపాధ్యక్షులు అందె భాస్కరాచారి పార్టీ జెండా ఎగురవేసి అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా అక్కపాక తిరుపతి మాట్లాడుతూ 42 సంవత్సరాల క్రితం హైదరాబాద్ కేంద్రంగా బడుగు బలహీన వర్గాలకు బాసటగా స్వర్గీయ నందమూరి తారకరామారావు పార్టీకి అంకురార్పణ చేశారని అన్నారు. బిసి, ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాధికారం కల్పించే లక్ష్యంతో నాడు ఎన్టీఆర్ పెట్టిన పార్టీ నేటికి బడుగు, బలహీన వర్గాల మదిలో చెరగని ముద్ర వేసిందని అన్నారు. పార్టీ రాబోయే రోజుల్లో తెలంగాణలో పూర్వ వైభవం దిశగా అడుగులు వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మంథని నియోజక వర్గ ఇన్‌ఛార్జి అందె భాస్కరా చారి, పెద్దపల్లి పార్లమెంట్ కార్యదర్శి కోల కిషన్ రావు, టౌన్ అధ్యక్షులు కొప్పుల మురళీ, పెద్దపల్లి మండల అధ్యక్షులు కలవేణ రాజేశం, కమాన్‌పూర్‌మండల అధ్యక్షులు కీర్తి సత్యనారాయణ, రామగిరి మండల అధ్యక్షులు కంటిపూడి రామకృష్ణ, నాయకులు విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు నిరసన దీక్షను జయప్రదం చేయండి

**- మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల**

**రైతు నిరసన దీక్ష సభ ఏర్పాట్లను పరిశీలించిన మాజీ మంత్రి**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ఈ నెల 30న రైతులకు మద్ధతుగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించనున్న 36 గంటల నిరసన దీక్షకు సంబంధించి ఏర్పాట్లను మాజీ మంత్రి, బిఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ శుక్రవారం పరిశీలించారు. రైతు నిరసన దీక్షను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండిపోయిన యాసంగి పంటలకు నీళ్లు అందించి కాపాడాలని, పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 25వేల పరిహారం చెల్లించాలని, పండిన పంట కొనేటప్పుడు ప్రభుత్వ హామీ మేరకు క్వింటాల్‌కు 500 రూపాయల బోనస్ చెల్లించాలని, రెండు లక్షల రుణ మాఫీ చేయాలని, ప్రభుత్వం హామీ మేరకు ఎకరాకు ఒక్కంటికి 15వేల రూపాయలు రైతు బంధు చెల్లించాలని, బ్యాంక్ అధికారులు రైతులపై చేస్తున్న బలవంతపు రుణ వసూళ్లను వెంటనే ఆపేయాలని, గత ప్రభుత్వం రైబి బీమా కిస్తు ఆగస్టు 2023 వరకు చెల్లించిందని, రైతు బీమా డబ్బులు వెంటనే చెల్లించి రైతులను ఆదుకోవాలని, శ్రీరాంసాగర్‌లో ఉన్న నీళ్లు విడుదల చేసి తక్షణమే పంటలు కాపాడాలని, కరెంట్ కోతలను అదుపు చేసి, 24గంటల కరెంట్‌ను అందించాలని, రైతు బంధు రాలేదని అడిగితే చెప్పుతో కొట్టండి అన్న మంత్రి వెంకట రెడ్డి రైతులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ ఈ నిరసన దీక్ష చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్ తదితరులున్నారు.

## ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న దాడులపై జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యునికి వినతి

పెద్దపల్లి, ప్రభాతవార్త.

జిల్లాలో ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న దాడులపై జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్‌కు తెలంగాణ ఎస్సీ, ఎస్టీ జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆరెల్లి మల్లేష్, పెద్దపల్లి ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిషన్ మెంబర్ యాసర్ల రాజ్‌కుమార్ (తిమోతి) వినతి అందజేశారు. జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యునిగా భారత రాష్ట్రపతి ద్వారా నియమితులైన వడ్డేపల్లి రామచంద్రంను ఎన్టీపీసీ జ్యోతి భవన్ గెస్ట్‌హౌస్‌లో శుక్రవారం వారు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. అనంతరం వినతి పత్రాన్ని అందజేశారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న దాడులను నివారించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. వినతి అందించిన వారిలో అరికిల్ల రమేష్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మొదుంపల్లి లక్ష్మీరాజం, లంక లక్ష్మి నర్సయ్య, చిలుక ఎల్లయ్య, ఎదుల్ల రాజయ్య తదితరులున్నారు.

# పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలి

## మొదటి పేజి తరువాయి..

జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన నేర సమీక్షా సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా నేర విచారణ మరింత సమర్థవంతంగా అన్ని స్థాయిలలో అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తూ ముందుకు సాగాలని అన్నారు. పోలీస్ స్టేషన్లలో నమోదయ్యే ప్రతికేసు వివరాలను ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు పొందుపరచాలని తెలిపారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. డిఎస్పీలు, సిఐలు తమ పరిధిలో ఉండే పోలీస్‌స్టేషన్ లలో నమోదైన వివిధ రకాల కేసులు యొక్క స్థితిగతులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ సంబంధిత ఎస్సైలకు కేసుల దర్యాప్తుకుసంబంధించి సూచనలు ఇవ్వాలని సూచించారు. ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు, వాహన తనిఖీలు నిర్వహించాలని, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే ప్రాంతాలపై నిఘా ఉంచాలని వారిపై కేసులునమోదు చేయాలని అన్నారు. రాష్ట్ర, జిల్లాల సరిహద్దుల నుండి వచ్చే గంజాయి, సరఫరాచేసే వ్యక్తులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి రవాణాను పకడ్బంధీగా నియంత్రించాలన్నారు. జిల్లాలో గంజాయి, మత్తు పదార్థాలు పూర్తి స్థాయిలో నిర్మూలించేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రత్యేక ప్రణాళికలను ఏర్పాటు చేసుకొని మండలాల్లో, గ్రామాల్లో నిత్యం తనిఖీలు నిర్వహిస్తూ ముందుకు సాగుతుంది అన్నారు. గంజాయి మరే ఇతర మత్తు పదార్థాలు అమ్ముతున్నట్లు రవాణా చేస్తున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీస్‌స్టేషన్‌కి లేదా డయల్ 100కు సమాచారం అందించాలని, సమాచారం అందించిన



వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. నాన్‌బెయిలబుల్ వారెంట్లను త్వరగా ఎగ్జిక్యూట్ చేయడం వల్ల కేసు విచారణ విజయవంతంగా పూర్తి అయి సకాలంలో బాధితులకు న్యాయం జరుగుటకు ఆస్కారం ఉంటుందని అన్నారు. జిల్లాలో పటిష్టమైన ప్రణాళికతో ప్రశాంత వాతావరణంలో రాబోవు లోక్‌సభ ఎన్నికులు జరిగేలా ప్రతి ఒక్క అధికారి ఇతర శాఖల సమన్వయంతో కలిసి పనిచేయాలని సూచించారు. జిల్లాకు అక్రమంగా డబ్బు, మద్యం, ఇతర వస్తువులు రానీయకుండా పకడ్బంధీగా చెక్‌పోస్టుల నిర్వహణ ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో ఎఎస్పీ శివం ఉపాధ్యాయ, డిఎస్పీలు రఘుచందర్, ఉమామహేశ్వర్ రావు, రంగారెడ్డి, డిసిఆర్‌బి, సిసిఎస్, ఎస్బీ, ఐటీ కోర్, ఇన్స్పెక్టర్‌లు శ్రీనివాస్, లక్ష్మినారాయణ, నాగేశ్వరరావు, రఫీక్ ఖాన్, సిఐలు, ఎస్సైలు, డిసిఆర్‌బి, ఐటీకోర్ సిబ్బందిపాల్గొన్నారు.

# అభివృద్ధి ప్రణాళిక వివరించండి

- అఖిల పక్షం వేయండి - అభివృద్ధిని అందరూ స్వాగతిస్తారు
- రాత్రి పూట ఎందుకు కూల్చివేత ?
- ఎన్నికల హామీలు అలాగే మిగిలిపోయాయి
- నేటి నుంచి జిల్లా కేంద్రంలో 36గంటల రైతు నిరసన దీక్ష
- విలేకరుల సమావేశంలో కోరుకంటి చందర్

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలపై ప్రణాళిక వివరించాలని, అభివృద్ధిని అందరూ స్వాగతిస్తారని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటిచందర్ అన్నారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తా ఏరియాలో రోడ్ల వెడల్పు కార్యక్రమంలో కొంత మంది చిరు వ్యాపారులకు నష్టం అవకాశాలు ఉన్నాయని, అలా ఎవ్వరికీ నష్టం వాటిల్లకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరుకంటి చందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. బాధితులతో ఒకసారి సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడితే ఎవ్వరికీ ఏ విధమైన బాధలు ఉండవని ఆయన అభిప్రాయ పడ్డారు. రాత్రి పూట ఎందుకు కూల్చివేత అంటే ప్రజలు ఎవ్వరికీ ఇబ్బందులు కలగకుండా రాత్రి పూట కూల్చివేత చేస్తున్నట్లు తెలిసింది.

### ఎన్నికల హామీలు ఏమయ్యాయి ?

కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికలలో అమలు చేయడానికి సాధ్యం కానీ హామీ ఇచ్చి ప్రజలను మోసం చేశారని కోరుకంటి చందర్ ఆరోపించారు. కల్యాణ లక్ష్మి పథకాన్ని లక్ష రూపాయలతోపాటు ఒక తులం బంగారం ఇస్తామని ఇచ్చిన వాగ్దానం ఏమయిందని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. అలాగే వృద్ధులకు నాలుగు వేల రూపాయల పెన్షన్ ఏదని, అలాగే వికలాంగులకు ఆరు వేల రూపాయల పెన్షన్ ఏమైందని ప్రశ్నించారు. మహిళలకు అందరికీ ప్రతి నెల 2500 పెన్షన్ ఇస్తామని చేసిన వాగ్దానాలన్ని




మహిళలు ప్రశ్నించే సమయం వచ్చిందని ఆయన అన్నారు.

**నేడు జిల్లా కేంద్రంలో 36గంటల రైతు నిరసన దీక్ష ..:** రైతులకు ఇచ్చిన హామీలు కాదు గని కనీస పంటల పొలాలు ఎండిపోతున్న పట్టించుకునే నాయకులు లేరని, ప్రభుత్వం మొదుద నిద్ర లేపడానికి నేటి నుంచి 36గంటలు రైతులతో కలిసి నిరసన దీక్ష చేయనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా కేంద్రం పెద్దపల్లి కలెక్టరేట్ కార్యాలయం ముందు ఈ నిరసన దీక్ష కార్యక్రమంలో జిల్లాలోని రైతాంగం, రైతులందరూ పాల్గొనాలని ఆయన కోరారు. నీరు లేక ఎండిపోయిన పొలాలన్నింటికి ప్రతి ఎకరాకు 25వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష నిర్వహించనున్నామని తెలిపారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పాల్గొంటారని, కార్యకర్తలు, నాయకులు, ముఖ్యంగా రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరుకంటి చందర్ కోరారు. ఈ విలేకరుల సమావేశంలో నాయకులు పిటి. స్వామి, ఎన్. మురళీధర్ రావు, గోపు అయిలయ్య, మాదాసు రామమూర్తి, బొడ్డు రవీందర్, జెవి రాజు, చల్లగురుగుల మొగిలి, మెతుకు దేవరాజు, కే. కృష్ణవేణి, కవితా సరోజిని తదితరులున్నారు.

# రైతు నిరసన దీక్షను జయప్రదం చేయండి

- మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల
- రైతు నిరసన దీక్ష సభ ఏర్పాట్లను పరిశీలించిన మాజీ మంత్రి

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** ఈ నెల 30న రైతులకు మద్దతుగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించనున్న 36 గంటల నిరసన దీక్షకు సంబంధించి ఏర్పాట్లను మాజీ మంత్రి, బిఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ శుక్రవారం పరిశీలించారు. రైతు నిరసన దీక్షను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండిపోయిన యాసంగి పంటలకు నీళ్లు అందించి కాపాడాలని, పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 25వేల పరిహారం చెల్లించాలని, పండిన పంట కొనేటప్పుడు ప్రభుత్వ హామీ మేరకు క్వింటాల్‌కు 500 రూపాయల బోనస్ చెల్లించాలని, రెండు లక్షల రుణ మాఫీ చేయాలని, ప్రభుత్వం హామీ మేరకు ఎకరాకు ఒక్కంటికి 15వేల రూపాయలు రైతు బంధు చెల్లించాలని, బ్యాంక్ అధికారులు రైతులపై చేస్తున్న బలవంతపు రుణ వసూళ్లను వెంటనే ఆపేయాలని, గత ప్రభుత్వం రైబీ బీమా కిస్తు ఆగస్టు 2023 వరకు చెల్లించిందని, రైతు బీమా డబ్బులు వెంటనే చెల్లించి రైతులను ఆదుకోవాలని, శ్రీరాంసాగర్‌లో ఉన్న నీళ్లు



విడుదల చేసి తక్షణమే పంటలు కాపాడాలని, కరెంట్ కోతలను అదుపు చేసి, 24గంటల కరెంట్‌ను అందించాలని, రైతు బంధు రాలేదని అడిగితే చెప్పుతో కొట్టండి అన్న మంత్రి వెంకట రెడ్డి రైతులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ ఈ నిరసన దీక్ష చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్ తదితరులున్నారు.

# రైస్ మిల్లర్లతో అదనపు కలెక్టర్ సమావేశం



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలోని రైస్ మిల్లర్లతో అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్‌లాల్ కలెక్టరేట లోని ఆయన ఛాంబర్‌లో సమావేశం నిర్వహించారు. ఖరీఫ్ 2023-24 సీజన్‌కు సంబంధించి బకాయి పడిన ఎసికేలను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఎస్‌ఓ, డిటిసిఎస్‌లు, సంబంధిత మిలర్స్ సభ్యులు పాల్గొన్నారు.

# చెక్ పోస్ట్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



**తంగళ్ళపల్లి, మార్చి 29, ప్రభాతవార్త:** తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని జిల్లెళ్ళ వద్ద ఏర్పాటు చ ఏసిన చెక్ పోస్ట్‌ని ట్రైనీ ఐపీఎస్ రాహుల్ రెడ్డితో కలసి ఆకస్మిక తనిఖీ చేసి చెక్ పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ...రానున్న లోక్ సభ ఎన్నికలలో ఏలాంటి అవాంచనీయ సంఘటనలకు తావు లేకుండా జిల్లా సరిహద్దుల్లో 6 చెక్ పోస్ట్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా సరైన ఆదారాలు చూపించకుండా తరలించే నగదు, నగలు, ఇతరత్రా సొత్తును సీజ్ చేసి జిల్లా గ్రీవియన్స్ కమిటీకి అప్పజెప్పడం జరుగుతున్నారు. ఎన్నికల నిబందనల మేరకు నూ. 50 వేలకు మించి నగదు తీసుకువెళ్ళరాదని, పెద్ద మొత్తంలో నగదు, ఆభరణాలు ఉంటే తప్పనిసరిగా వెంట సంబంధిత పత్రాలు ఉండాలని సూచించారు. ఎస్పీ గారి వెంట ఎస్.ఐ సుధాకర్ సిబ్బంది ఉన్నారు.

# ఎలిగేడులో పడకేసిన పారిశుద్ధ్యం

- పట్టించుకోని అధికారులు

**ఎలిగేడు, ప్రభాతవార్త :** ఎలిగేడు మండల కేంద్రంలోని పలు వార్డుల్లో మురికి కాలువల్లో చెత్తాచెదారం పేరుకు పోయి దుర్గంధం వస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. కొంతకాలంగా మురికి కాలువల్లో చెత్తాచెదారాన్ని తొలగించక పోవడంతో గడ్డి పెరిగి దోమలు వ్యాప్తి రోగాల బారినపడుతున్న అధికారులు ఈ వైపు చూడడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో ప్రజాప్రతినిధుల పదవీకాలం ముగియుడంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. రాజకీయాలకతీతంగా గ్రామాల్లో మెరుగైన వసతులు కల్పించి ప్రజల ఇబ్బందులను తీరుస్తారని ఆశపడ్డ ప్రజలకు అడియాశలే అయ్యాయి ప్రతిరోజు పారిశుద్ధ్యం పరిసరాల పరిశుభ్రతను పరిశీలించవలసిన అధికారులు వస్తున్నామా, పోతున్నామా అనే దోరణిలో విధుల్లో నిర్లక్ష్యం చేయడంతో గ్రామాల్లో పారిశుద్ధ్యం పడకేసిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకోని సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.



